నల్లగొండ

# వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి


సోమవారం 13, ఫిబ్రవరి 2023 16 పేజీలు




## ఘనంగా నృసింహుని నిత్య కల్యాణం

మఠంపల్లి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మి నరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహ తిలకించి 2లో...




# ముంచుకొస్తున్న.. ముహూర్తం

2 లో..

- ముఖ్యమంత్రి ప్రకటనతో ఏజన్సీలో సందడి
- అటవీ హక్కుల చట్ట పరిధిలోనే లబ్దిదారుల ఎంపిక
- కేంద్ర ప్రభుత్వ పెద్దల డేగకన్ను
- ఎఫ్‌సి-22 నిబంధనలు అనివార్యమంటున్న నిపుణులు

### పోడు పట్టాల పంపిణీకి శరవేగంగా ఏర్పాట్లు

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ

ఎన్నేళ్ళగానో ఎదురు చూస్తున్న సుముహూర్తం రానేవస్తున్నది. ఈనెలాఖరుకల్లా అర్హులైన పోడుసాగుదారులకు పట్టాలిస్తామని స్వయంగా ముఖ్యమంత్రి కెసిఆరే., అసెంబ్లీలో ప్రకటించేశారు. పట్టా సర్టిఫికెట్లే కాదు.., రైతుబంధు పథకంతో పాటు విద్యుత్ ఇత్యాది వ్యవసాయావసర మౌలిక సదుపాయాలూ అందిస్తామన్నారు. ఆ మేరకు యంత్రాంగం వేగంగా ఏర్పాట్లు చేస్తున్నది. రెవెన్యూ-అటవీ-పంచాయతీరాజ్-విద్యుత్-గిరిజనాభివృద్ధి విభాగాలు సంయుక్తంగా కలెక్టరేట్‌లో సమావేశాలు నిర్వహిస్తు న్నారు. మంచిచెడులన్నీ సమీక్షిస్తూ మార్గదర్శకాలను సిద్ధం చేస్తున్నారు. సిఎం ప్రకటన మేరకు ప్రకటిత తేదీకల్లా ఈ మహత్కార్యం పూర్తికావడం దాదాపు ఖాయం. ఈ పర్యవసానంతో ఏజన్సీలో పండుగ వాతావరణం నెలకొన్నది. 2005-జాతీయ అటవీ హక్కుల చట్టంలోని నిబంధనలకు లోబడి మాత్రమే ఈ లబ్ధిదారుల ఎంపిక తదనుగుణంగా పోడు పట్టాల పంపిణీ ఉంటుందనే విషయాన్ని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ ఆంక్షలతోనే.., ప్రస్తుతం పోడు ఆధారిత గిరిజన కుటుంబాల్లో "ఖేదం-మోదం" రెండూ వ్యక్తమ వుతున్నాయి. లబ్ధిపొందినవారు సంబరాలు చేసుకుంటుంటే.., చట్ట నిబంధనలకు అర్హులు కానివారు మాత్రం డీలాపడిపోతున్నారు. ఈవిషయంలో నూరు శాతం మేలుచేసే అవకాశం

## షుగర్, బీపీ వ్యాధిగ్రస్తులకు కిట్‌ల పంపిణీకి..

# సన్నాహాలు



- నెలవారీగా ఉచిత మందుల పంపిణీ
- ఎన్‌సిడి పోర్టల్‌లో వివరాల నమోదు
- వ్యాధిగ్రస్తుల గుర్తింపు నిరంతర ప్రక్రియ

నడిగూడెం, ప్రభాతవార్త : షుగర్, బిపి వ్యాధిగ్రస్తులను గుర్తిం చి కిట్‌లు పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం రాష్ట్ర ప్రభుత్వం చుడుతుంది. ఈ రెండు దీర్ఘకాలిక వ్యాధులు కావడంతో నివారణ చర్యల్లో భాగంగా 2022 ఆగస్టు నుంచి గ్రామాల్లోని వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు రక్తపోటు, మధుమేహ వ్యాధిగ్రస్తులను గుర్తిస్తున్నారు. గుర్తించిన వారి వివరాలను ఎన్‌సిడి(నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్) పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు. ప్రతి నెలా గ్రామాల్లో తిరిగి సదరు వ్యాధిగ్రస్తులను గుర్తించి నివేదికలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు పంపుతున్నారు. గుర్తించిన వ్యాధిగ్రస్తులకు కిట్‌లు అందజేయాలని ప్రభుత్వం భావించింది.




2 లో..

## ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన లారీ

### భార్య మృతి

### భర్తకు తీవ్రగాయాలు

మాడ్గులపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:

కూతురిని చూసేందుకు వెళ్లిన తల్లి మార్గం మధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెంది కానరాని లోకానికి వెళ్లగా ప్రమాదంలో తీవ్రగాయాలైన తండ్రి కొన ఊపిరిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దుర్ఘటన మాడ్గులపల్లి



2లో...

మండలం కుక్కడం వద్ద ఆదివారం జరిగింది. మిర్యాలగూడ పట్టణానికి చెందిన ధైద లక్ష్మి(32) అక్కడికక్కడే మృతి చెందగా భర్త ధైద వెంకన్నకు తీవ్రగాయాలు కావడంతో చికిత్స



16లో...

## ఎస్సీ వర్గీకరణపై బిజెపి చేస్తుంది నమ్మక ద్రోహమే

మందకృష్ణ మాదిగ

# ముంచుకొస్తున్న ముహూర్తం

(మొదటి పేజీ తరువాయి..)

ఏ రాష్ట్రానికీ లేనట్లే. ఏజన్సీలో పండుగవాతావరణం నెలకొన్నది. 2005- జాతీయ అటవీహక్కుల చట్టంలోని నిబంధనలకు లోబడి మాత్రమే ఈ లబ్ధిదారుల ఎంపిక తదనుగుణంగా పోడు పట్టాల పంపిణీ ఉంటుందనే విషయాన్ని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ ఆంక్షలతోనే.., ప్రస్తుతం పోడు ఆధారిత గిరిజన కుటుంబాల్లో "ఖేదం-మోదం" రెండూ వ్యక్తమవు తున్నాయి. లబ్ధిపొందినవారు సంబరాలు చేసుకుంటుంటే..,చట్ట నిబంధనలకు అర్హులు కానివారు మాత్రం డీలాపడిపోతున్నారు. ఈవిషయంలో నూరుశాతం మేలుచేసే అవకాశం ఏ రాష్ట్రానికీ లేనట్లే.

అసంతృప్తిని చల్లార్చే మార్గం కనిపించడంలేదు :

తాజా పోడు పట్టాల జారీ అనేది బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రతిష్ఠని తెచ్చిపెడుతుందనడంలో సందేహం లేదు. అదే సమయంలో పట్టాలకు నోచుకోనివారిని ఏవిధంగా సముదాయిస్తారనేది కూడా ఇప్పుడు అందరినీ తొలుస్తున్న ప్రశ్న. జాతీయ అటవీ హక్కుల చట్టం-2005 కి లోబడి మాత్రమే పోడుపట్టాల అర్హుల్ని ఎంపిక చేస్తారని ఇప్పటికి చాలాసార్లు చెప్పుకున్నాం. ఇందులో కటాఫ్ తేదీ పెట్టారు. ఈ తేదీకిముందుగా గిరిజనులైతే కనీసం ఒక తరం, గిరిజనేతరులైతే గరిష్ఠంగా మూడు తరాలపాటు, పోడుసాగుపై ఆధారపడి జీవిస్తుంటేనే..,పోడుపట్టాలకు అర్హులౌతారనే విషయం కూడా అందరికీ తెలిసిందే. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఈ నిబంధనకు లోబడి మాత్రమే పట్టాలు సిద్ధం చేస్తున్నది. ఇక్కడే సమస్య ఉత్పన్నమవుతుంది. నిజానికి ఇందులో అర్హులు (చట్టం ప్రకారం) 10శాతం ఉంటే..,అనర్హులు 90శాతం ఉన్నారు. సర్కార్ ఏమీచేయలేని పరిస్థితి. ఈనెలాఖరుకి పట్టాల పంపిణీ పూర్తవుతుంది. అటవీహక్కుల చట్టనిబంధనల మేరకు మాత్రమే పట్టాలు జారీ అవుతాయి. 80నుంచి90శాతం మంది అనర్హులుగా మిగిలిపోతారు. వీరందరికీ రాష్ట్ర సర్కార్ ఏదైనా వెసులుబాటు కల్పించాలన్నా.., కేంద్ర ప్రభుత్వ అటవీ నియమాలు ఆటంకాలుగా ఉన్నాయి. ఏమాత్రం వీలుకాదు. "ఫారెస్ట్ కన్సర్వేషన్ రూల్స్-2022" ముల్లుకర్ర సిద్ధంగా ఉన్నది. తన పేద గిరిజనులకు చట్టాలను కాదని ఏదైనా కాస్త మేలుచేద్దామన్నా అవకాశమే లేకుండా పోయింది. అసలు పోడుభూముల సంగతి దేవుడెరుగు..,ఈ రూల్స్ వల్ల ఏజన్సీలో గిరిజనుల పురోగతికే ప్రమాదం వాటిల్లబోతున్నదంటూ జాతీయస్థాయిలో అప్పుడే ఉద్యమాలు మొదలయ్యాయి.

ఏమిటీ కన్సర్వేషన్ రూల్స్ ?

ఫారెస్ట్‌కన్సర్వేషన్ ఏక్ట్ (ఎఫ్‌సిఎ)-1998 అనే మనకొక చట్టం ఉన్నది. జాతీయస్థాయిలో అటవీ సంరక్షణకోసం అందులో ఎన్నో మార్గదర్శకాలను పొందుపరిచారు. ఐతే ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం దీనిలో అనేక సవరణలు తీసుకొచ్చి, ఈ చట్టం స్వరూపాన్ని-లక్ష్యాన్నే మార్చేశారనే ఆందోళనలు దేశవ్యాప్తంగా మొదలయ్యాయి. 28.06.2022 తేదీన ఆ పాత చట్టానికి మరో ఆకారం తెచ్చి దీన్ని ఫారెస్ట్ కన్సర్వేషన్ రూల్స్(ఎఫ్‌సి)-2022 అని నామకరణం చేశారు. అసలు ఎఫ్‌సిఎ నిర్దేశిస్తున్నదేమంటే, దేశంలో షెడ్యూల్డ్ ప్రాంతాలుగా డిక్లేర్ చేయబడిన చోట్ల అడవుల సంరక్షణకు పెద్దపీట వేయలని. ఎక్కడైనా అడవులను తీసివేయాల్సిన పరిస్థితి వస్తే..,అంటే ఏదేని భారీ పరిశ్రమో లేదా ఇంకేదైనా అభివృద్ధికోసమో "డి-ఫారెస్టయిజేషన్" చేయాల్సి వచ్చే సందర్భాల్లో అందుకు అవసరమైన అనుమతుల అంశంలో ఆ చట్టం కఠినతర నిబంధనలు విధించింది. అటవీభూముల్ని అటవేతర అవసరాలకు ఎట్టిపరిస్థితుల్లోనూ వినియోగించరాదని అందులో కరాకండిగా చెప్పారు. కానీ 2022 ఎఫ్‌సి సవరణ ప్రకారం కనుక చూస్తే అవన్నీ దాదాపు తీసేసినట్లేననే ఆందోళనలను పెల్లుబుకుతున్నాయి. ఎఫ్‌సి రూల్స్ 2022- అండర్‌సబ్‌సెక్షన్ క్లాజ్-బి(2) ఆఫ్‌సబ్‌రూల్ 6 ఆఫ్ 9 ద్వారా అనేక మార్పులు చేయబడ్డాయి. ఎవరైనా బడా పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు పెట్టాలన్నా, లేదా ఇంకేదైనా పెద్దఎత్తున అభివృద్ధి చేపట్టాలన్నా..,అందుకు ఆయా రాష్ట్రప్రభుత్వాల ఆమోదమో, "పెసా" కమిటీల తీర్మానాలో ఏవీ అవసరం లేదని ఈ రూల్స్ వెసులు బాటు ఇస్తున్నాయి. ఎఫ్ఆర్ నిబంధనలేకాదు, మినిస్ట్రీఆఫ్ ఎన్విరాన్‌మెంటు ఫారెస్ట్ అండ్ క్లయిమేట్ ఛేంజెస్ (ఎంఒఇఎఫ్‌సిసి వారి ఆంక్షలతో పాటుగా గిరిజన సంక్షేమానికి ఉపయుక్తమయ్యే 2002-2004-2014-2017 సంవత్సరాల్లో రూపొందించిన సమస్త నియమాల్లోని ఏ అంశం కూడా..,ప్రస్తుత "డి-ఫారెస్ట యిజేషన్" ప్రక్రియకు ఆటంకం కారాదని ఈ 2022 కన్సర్వేషన్ రూల్స్‌లో బల్లగుద్ది చెప్పడంతో..,అటవీ ప్రాంతాల్లోని గిరిజన సహజ న్యాయసూత్రాలు, వారి హక్కులకు భంగం వాటిల్లబోతున్నదంటూ..,ఇప్పటికే ఒడిసా రాష్ట్రంలో గిరిజన సంఘాలు ఆందోళనలు మొదలెట్టాయి. ఇంతకీ దీన్నిక్కడ ఎందుకు ప్రస్తావించాల్సి వస్తున్నదంటే.,2005-జాతీయ అటవీహక్కుల్లోని నిబంధనలకు అర్హులు కానివారికి సయితం, రాష్ట్ర ప్రభుత్వం ఏదయినా జాలితలచి న్యాయం చేయాలన్నా.,ఎఫ్‌సిరూల్స్-2022 అనేది అడ్డుపడుతుంది. ఎట్టిపరిస్థితుల్లోనూ రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో వేలుపెట్టే అవకాశమే లేదు. పైగా ఏ రాష్ట్రమైనా స్వతంత్రించి నిర్ణయం తీసుకుంటుందేమోనని, సెంట్రల్ రిజర్వ్ ఫారెస్ట్ నిఘాకళ్ళు నిరంతరం పర్యవేక్షిస్తున్నాయట.

# షుగర్, బిపి వ్యాధిగ్రస్తులకు కిట్‌ల పంపిణీకి సన్నాహాలు

(మొదటి పేజీ తరువాయి..)

వయస్సుతో సంబంధం లేకుండా షుగర్ వ్యాధి సంక్రమిస్తుంది. మారుతున్న జీవన విధానం, సరైన పౌష్టికాహారం తీసుకోకపోవడం, వ్యాయామం చేయకపోవడం, ఒత్తిడి కారణంగా షుగర్ వ్యాధి బారిన ఎంతో మంది పడుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా వ్యాధి వ్యాపించకుండా ఉండేందుకు అనేక నివారణ చర్యలు తీసుకుంటుంది. షుగర్ వ్యాధి బారిన పడిన వారు జీవితాంతం మందులను వాడక తప్పదు. ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. పలు సందర్భాల్లో కళ్లు, నరాలు, గుండె, కిడ్నీలపై ప్రభావం చూపుతుంది. సకాలంలో గుర్తించి చికిత్స చేయించుకోకపోతే వ్యాధి తీవ్ర రూపం దాల్చి సమస్యలు తలెత్తుతాయి. దాహం వేయడం, నోరు పొడిగా మారడం, తీవ్రమైన అలసట, నీరసం, తరుచుగా మూత్ర విసర్జన, అధికంగా ఆకలి వేయడం తదితర లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్లను సంప్రదించి పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుంది. అంతే కాకుండా రక్తపోటు(బిపి) బారిన పడే వారి సంఖ్య కూడా పెరుగుతుంది. రక్తపోటు పెరిగినప్పుడు తలనొప్పి, సరిగా నిద్రపట్టకపోవడం, చూపు మసక బారడం, విపరీతమైన అలసట, గుండె దడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తదితర లక్షణాలు కనిపిస్తాయి. గుండెకు రక్తం అందించే ధమనులు కుంచించుకుపోతాయి. ఈ లక్షణాలు ఉన్న వారు వెంటనే డాక్టర్లను సంప్రదించి నివారణ చర్యలు తీసుకుంటున్నారు. బిపిని అదుపులో ఉంచేందుకు కావాల్సిన పరీక్షలు చేయించుకుని మందులను వాడుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా షుగర్, బిపి వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతుండడంతో అవేర్‌నెస్ కార్యక్రమాలతో పాటు ఎప్పటికప్పుడు నివారణ చర్యలు తీసుకుంటుంది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత వ్ం కూడా షుగర్, బిపి వ్యాధిగ్రస్తులను గుర్తించి కిట్‌లు పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుడుతుంది. ఈ రెండు దీర్ఘకాలిక వ్యాధులు కావడంతో నివారణ చర్యల్లో భాగంగా 2022 ఆగస్టులో గ్రామాలో ్లని వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు రక్తపోటు, మధుమేహ వ్యాధిగ్రస్తులను గుర్తిస్తున్నారు. గుర్తించిన వారి వివరాలను ఎన్‌సిడి(నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్) పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు. ప్రతి నెల గ్రామాల్లో తిరిగి సదరు వ్యాధిగ్రస్తులను గుర్తించి నివేదికలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు పంపుతున్నారు. గుర్తించిన వ్యాధిగ్రస్తులకు కిట్‌లు అందజేయాలని ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలో ఎన్‌సిడి కిట్‌ల రూపంలో మందులను వ్యాధిగ్రస్తులకు అందజేయనున్నారు. వైద్య సిబ్బంది భాదితుల ఇళ్లకు వెళ్లి ఉచితంగా అందజేసే కార్యక్రమానికి సాధ్యమైనంత తొందరలో శ్రీకారం చుట్టనుంది. ఈ మేరకు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించే పనుల్లో నిమగ్నమయ్యారు. ప్రస్తుతం కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతున్నందున సాధ్యమైనంత త్వరగా పంపిణీ చేసేందుకు సమాయాత్తం అవుతున్నారు. ఇప్పటికే గుర్తించిన మధుమేహం, రక్తపోటు వ్యాధిగ్రస్తులకు ప్రతి నెలా ఆసుపత్రుల్లో ఉచితంగా మందులను అందిస్తున్నారు. కిట్‌లు కూడా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయాలకు చేరుకున్నట్లు సమాచారం. 2019లో కరోనా వ్యాపించినప్పటి నుండి వైద్య సిబ్బంది ఏదో ఒక పనిలో బిజీ బిజీగా ఉంటున్నారు. నిరంతర వైద్య కార్యక్రమాల్లో నిమగ్నమవడంతో విరామం దొరకని పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా ప్రభుత్వం షుగర్, బిపి వ్యాధిగ్రస్తులకు కిట్‌లను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావడంతో మరోసారి వైద్య సిబ్బందికి అదనపు భాద్యతలు పెరగనున్నాయి.

మందులను ఎలా వేసుకో వాలో కూడా వాటిపై రాశారు. ఉదయం, మధ్యాహ్నం, రాత్రి మూడు పూటలు ఏ మందులు వేసుకోవాలో వ్యాధిగ్రస్తులు తేలికగా గుర్తించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ రక్తపోటు, మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇదొక మంచి అవకాశం. గుర్తించిన వారి వివరాలను ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది వద్ద ఉన్నాయి. వ్యాధిగ్రస్తుల గుర్తింపు నిరంతర కార్యక్రమం. బిపి, షుగర్ వ్యాధులకు సంబంధించిన లక్షణాలు ఉన్న వారు ఎవరైనా సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లను సిబ్బందిని సంప్రదించి పేర్లు నమోదు చేయిం చుకోవాలని సిబ్బంది సూచిస్తున్నారు. వ్యాధులతో భాదపడకుండా ప్రభు త్వం అందజేయనున్న కిట్‌లను ఉపయోగించుకుని వ్యాధులు తీవ్ర మవ కుండా జాగ్రత్తలు పాటించాలని వైద్యాధికారులు, సిబ్బంది కోరుతున్నారు.

# ఘనంగా నృసింహుని నిత్య కల్యాణం

(మొదటి పేజీ తరువాయి..)

పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని త రించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్యనిర్వ హణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన లారీ

(మొదటి పేజీ తరువాయి..)

నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వేములపల్లి ఎస్ఐ కైగూరి నరేష్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ పట్టణం నందిపాడుకు చెందిన దైద లక్ష్మణ్‌రేఖ, ఆమె భర్త దైద వెంకన్న ఆదివారం కావడంతో నల్లగొండ హాస్టల్లో ఉంటున్న తన కూతురు వద్దకు ద్విచక్ర వాహనంపై వెళ్లుతుండగా మధ్యాహ్న సమయంలో మిర్యాలగూడ నుంచి నల్లగొండ వైపు వెళ్లుతున ్న లారీ అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడం జరిగింది. ఈ ప్రమాదంలో దైద లక్ష్మణరేఖ అక్కడే మృతి చెందగా ఆమె భర్త వెంకన్నకు తీ వ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. వెంకన్న ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కొరకు హైద్రాబాద్ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి సోదరి లోకేశ్వరి ఫిర్యాదు మేరకు ప్రమాదానికి కారణమైన లారీడ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# వైభవంగా లక్ష్మీ నరసింహాస్వామి హంసవాహన సేవ

అర్వపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:



అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీనరసింహాస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం అర్ధరాత్రి హంస వాహన సేవ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లను హంస వాహనంపై పురవీధుల్లో ఊరేగించారు. మహిలలు మంగళ హారతులు కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పీటీ దావుల వీరప్రసాద్‌యాదవ్, చిల్లంచర్ల విద్యాసాగర్, సర్పంచ్ బైరబోయిన సునీత రామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్, ఉపసర్పంచ్ ప్రభాకర్, కె. నరేష్, దేవాలయ జూనియర్ అసిస్టెంట్ పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, వంశపారపర్య అర్చకులు విఖనసాచార్యులు, రాంబాబు, అయ్యంగార్, ఆనంద్ దీక్షితులు, పవన్, భక్తులు పాల్గొన్నారు.

# అరుణ్ సాగర్ పురస్కారాల ప్రదానోత్సవం

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని వీరభద్రాఫంక్షన్‌హాల్‌లో అరుణ్‌సాగర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం అరుణ్‌సాగర్ పురస్కారాల ప్రధానోత్సవ సభ జరిగింది. తెలంగాణ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో అరుణ్‌సాగర్ జీవన సాఫల్య పురస్కరంను సీనియర్ పాత్రికేయులు రామచంద్రమూర్తి, అరుణ్‌సాగర్ విశిష్ట సాహితీ పురస్కారమును ప్రముఖ కవయిత్రి, రచయిత కుప్పిలి పద్మకు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ .. రచయితగా, కవిగా, జర్నలిస్టుగా అరుణసాగర్ శైలిని ప్రశంసించారు. జర్నలిజంలో అరుణ్‌సాగర్ నూతన వరవడిని సృష్టించారని తెలిపారు. అరుణ్‌సాగర్ మన మధ్య లేని లోటు తీరనిది అని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్ జూలూరు గౌరీ శంకర్ మాట్లాడుతూ .. అరుణ్‌సాగర్ చేసిన రచనలు అద్భుతం అని ప్రశంసించారు. సమాజ హితం కోరే ఎన్నో కథనాలు వెలువరిం చారని పేర్కొన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబ శివరావు మాట్లాడుతూ .. జర్నలిజం విలువ లను పెంపొందిం చడంలో అరుణ్‌సాగర్ చేసిన కృషి మరువలేనిదని అన్నారు. సమాజ సేవలో జర్నలిస్టుల పాత్ర ప్రశంసనీయమన్నారు. ప్రముఖ వాగ్గేయకారులు ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న మాట్లాడుతూ .. తెలంగాణ జర్నలిస్టు చరిత్రలో అరుణ్‌సాగర్ చిరస్మరణీయుడుగా గుర్తుండిపోతారని అన్నారు. టీఎస్పీఎస్సీ మాజీ ఛైర్మన్ గంట చక్రపాణి మాట్లాడుతూ .. అరుణ్‌సాగర్ రచనలు ఎప్పుడు మనసును తట్టిలేపే విధంగా ఉన్నాయని వెల్లడించారు. తన రచనల్లో ఎల్లప్పుడూ పేదోడి పైనే ఆలోచన ఉండేదని తెలిపారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రచనలు సాగేవని వెల్లడించారు. అదేవిదంగా ఆంధ్రజ్యోతి సంపాదకులు కే.శ్రీనివాస్, సాక్షి పత్రిక సంపాదకులు వర్ధెల్లి మురళి అరుణ్‌సాగర్ పత్రిక రంగానికి చేసిన సేవలను గుర్తుచేశారు.

## అమరవీరుల ఆశయాలను సాధించాలి

మునగాల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



అమరవీరుల ఆశయాలను సాధించాలని కౌలు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్‌కె సైదా అన్నారు. ఆదివారం మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం తదనంతరం జరిగిన జమిందారీ వ్యతిరేక పోరాటంలో అమరులైన వారి స్థూపాల వద్ద సిపిఎం జెండాను నాయకులు ఎగురవేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం జరిగిన పోరాటంలో మునగాల పరగణాలో 33 మంది అమరులయ్యారన్నారు. వారి పోరా స్ఫూర్తితోనే మునగా పరగణాలో పేదలకు భూములు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు వీరబోయిన వెంకన్న, గ్రామ కార్యదర్శి వెంపటి బ్రహ్మం, కార్యదర్శులు భూతం వెంకన్న, వెంపటి వీరబాబు, ఖాజాబీ, భూతం మోహన్‌బాబు, కోడి వెంకన్న, వెంపి బుచ్చయ్య, నీలారపు కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుడిబండలో శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్


కోదాడ రూరల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో 220, 221 బూత్‌లలో శక్తి కేంద్ర ఇంచార్జి యరగాని రాధాకృష్ణ అధ్యక్షతన ఆదివారం ప్రజా గోస - బిజెపి భరోసా శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర నాయకలు నూనె సులోచన, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్ పాల్గొని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, బూత్ కమిటీ అధ్యక్షులు యరబోయిన శ్రీనివాస్, యరగాని గురవయ్య, మండల నాయకులు వెలువోలు చిట్టయ్య, దేవరశెట్టి సత్యనారాయణ, గాదరి పుల్లారావు, చిలుకూరు శ్రీనివాస్, శక్తి కేంద్ర ఇంచార్జి పొనగండ్ల వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాలకూరి రాములు దశ దినకర్మలో పాల్గొన్న తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు

మునుగోడు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



మండల పరిధిలోని చీకటిమామిడి గ్రామ మాజీ సర్పంచ్ పాలకూరి యాదయ్య తండ్రి పాలకూరి రాములు ఇటీవల మృతి చెందడంతో ఆదివారం వారి నివాసంలో దశ దినకర్మ నిర్వహించారు. తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె రవికుమార్ కార్యక్రమంలో పాల్గొని రాములు చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పోగుల ప్రకాష్, సోలిపురం, కోతులారం సర్పంచ్‌లు యాదయ్య, సత్యనారాయణ, ఇప్పర్తి ఉపసర్పంచ్ అశోక్, పాలకూరి అంజయ్య, రాకేష్, సాయి, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## 14న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

మర్రిగూడ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 14న ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో మండలంలో గత మూడు నెలల కాలంలో చేపట్టిన పనులు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించి పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు.

# ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడుస్తున్న కేంద్ర ప్రభుత్వం

మునుగోడు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త




కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడుస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లుగారి నర్సింహ విమర్శించారు. ఆదివారం ఉప్పునూతల రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వ్యవసాయ కార్మిక సంఘం మండల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించకుండా పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తుందన్నారు. ఉపాధి హామీ పథకానికి రూ. 2.50 లక్షల కోట్ల బడ్జెట్‌ను కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను పెంచడంతో ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ. 600 వేతనం ఇవ్వాలని, అదే విధంగా సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరచాలని, అదే విధంగా 50 సంవత్సరాలు నిండిన వృద్దులకు రూ. 5 వేలు పెన్షన్ ఇవ్వాలన్నారు. ఇ ండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇళ్లు నిర్మించుకోవడానికి రూ. 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంతకు ముందు నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అర్హులైన వారందరికీ వెంటనే ఇవ్వాలన్నారు. అర్హులైన వారికి తెల్ల రేషన్ కార్డులు, వ్యవసాయ కార్మికులకు వ్యవసాయ భీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి జహంగీర్, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, వ్యకాస మండల కార్యదర్శి కాయతి వెంకన్న, దుబ్బ వెంకన్న, గోస్కొండ మారయ్య, బొల్లుగారు ఎల్లయ్య, పందుల యాదయ్య, ముత్తయ్య, కట్టా లాలు, మాదగోని నర్సింహ, కర్నాటి రాములు, అందుగుల నర్సింహ, ఏర్పుల నరేష్, పెద్దమామిడి జానయ్య, కోడి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పెరిక విద్యార్థులకు ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు

కోదాడ టౌన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



ప్రభుత్వ ఉద్యోగాలైన గ్రూప్ - 2, 3, 4, ఎస్ఐ, కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న పెరిక కుల నిరుద్యోగుల కోసం సూర్యాపేట జిల్లా పెరిక కుల సంఘం, ఖైరతాబాద్ పెరిక హాస్టల్ వారి ఆధ్వర్య ంలో సంయుక్తంగా ఉచిత కోచింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు హాస్టల్ అధ్యక్షుడు అంగిరేకుల నాగార్జున తెలిపారు. ఆదివారం స్థానిక పెరిక హాస్టల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా వేలాది మంది నిరుద్యోగులను ఉద్యోగులుగా తీర్చిదిద్దిన అనుభవం కలిగి ఉండి పలుమార్లు రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంకులు, ఆలిండియా ప్రథమ ర్యాంకులు సాధింపజేసిన ముత్తినేని వీరయ్య సారథ్యంలో నడుస్తున్న శ్రీ రామానుజన్ ఐఎఎస్ స్టడీ సర్కిల్ హైద్రాబాద్ వారిచే ఉచిత శిక్షణ ఇప్పించడం జరుగుతుందని, వారికి నెలకు రూ. 1000 స్కాలర్‌షిప్‌ను కూడా ఖైరతాబాద్ పెరిక హాస్టల్ తరపున ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జుట్టుకొండ సత్యనారాయణ, వనపర్తి లక్ష్మీనారాయణ, రామినేని శ్రీను, సముద్రాల రాంబాబు, హసినబాద్ రాజేష్, పాయిలి జయరామయ్య, పత్తిపాక జనార్దన్, పత్తిపాక వేణు, బత్తిని కృష్ణ, గుండు అనురాధ, బచ్చు అశోక్, దొంగరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

మర్రిగూడ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా మండల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఆదివారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి చర్లగూడెం భూనిర్వాసితులు, ఖుదాభక్షుపల్లి, శివన్నగూడెం గ్రామాలకు చెందిన పలువురు రైతులు హైద్రాబాద్‌లోని ఆయన నివాసంలో వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అతి త్వరలోనే ఇచ్చిన హామీలతో పాటు మండలంలో నెలకొన్న సమస్యలన్నింటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, ఎంపిటిసి గోపాల్, ఐతగోని జంగయ్య, వెంకన్న, బలరాం, అబ్బయ్య, వెంకటయ్య, భాగ్యమ్మ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీపీఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా, కార్మిక వ్యతిరేక, కార్పోరేట్ అనుకూల బడ్జెట్‌కు నిరసనగా, అదానీ స్టాక్స్ కుంభకోణంలో అదానిపై జాయింట్ పార్లమెంట్ కమిటీ వేసి విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు నేడు ఉదయం 10 గంటలకు స్థానిక క్లాక్ టవర్ సెంటర్‌లో ఎస్‌బిఐ ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, ప్రజా సంఘాల భాద్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ నాయకులు నారబోయిన రవి జన్మదిన వేడుకలు

మునుగోడు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బడుగు బలహీనవర్గాల నాయకుడు నారబోయిన రవి ముదిరాజ్ జన్మదిన వేడుకలను ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో జంగిలి నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వనం నిర్మల యాదయ్య, బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు శిర్గమళ్ల కిషోర్, నాయకులు వనం లింగయ్య, బండారు మల్లేశం, జెట్టి గణేష్, కట్కూరి శంకర్, గోదాల సాగర్‌రెడ్డి, దొమ్మాటి నరేష్, బీసం కృష్ణ యాదవ్, మార్నేని గ్రేగోరి, శశి,ఎండి నజీర్, నెత్తికొండ్ల శాంతికుమార్, గొట్టిపాటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

మండలంలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నాగంపల్లి కిషోర్ మేనకోడలు లడె అక్షయ తిరుమలగిరి మండలం బండ్లపల్లి గ్రామానికి చెందిన రాకేష్‌ల వివాహం ఆదివారం సామ లక్ష్మీపాపిరెడ్డి గార్డెన్స్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకకు టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దైద రవీందర్, ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మండల అధ్యక్షులు జనపాల వెంకన్న, శ్యాం, సాయి, రాజశేఖర్, మహేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)



తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి చోరీకి పాల్పడిన సంఘటన ఆదివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పట్టణానికి చెందిన పసునూరు సుధాకర్ తన కుటుంబ సభ్యులతో కలిసి గత మూడు రోజుల క్రితం ఇంటికి తాళం వేసి తిరుపతికి వెళ్లాడు. ఆదివారం తిరుపతి నుండి తిరిగి ఇంటి లోపలికి వెళ్లి చూడగా ఇంట్లో దొంగలు ప్రవేశించి చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. ఇంట్లోని రెండు తులాల బంగారం, వెండి, రూ. 15 వేలు నగదు దొంగిలించినట్లు బాధితుడు ఫిర్యాదు చేయడంతో పట్టణ ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి సంగటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మాజీ సర్పంచ్ మల్లయ్యకు కాంగ్రెస్ నాయకుల నివాళి

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)



మండలంలోని తాళ్లవెల్లంల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ క ఒప మల్లయ్య ఇటీవల మృతి చెందాడు. గ్రామంలోని మృతుని స్వగృహంలో ఆదివారం కుటుంబ సభ్యులు దశ దినకర్మ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దైద రవీందర్, మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహులు పాల్గొని మల్లయ్య చిత్రపటానికి పూలు వేసి అంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో ఆ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చికిలంమెట్ల సైదులు, నాయకులు ముత్యాలు, రంగరాజు, శ్రీను, నర్సింహ, పాపయ్య, వినయ్, భిక్షం, పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

మఠంపల్లి ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)



ఇటీవల మఠంపల్లి మండలకేంద్రంలో వివిధ కారణాలతో మృతిచెందిన పలువురి కుటుంబాలను నల్గొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. మండలకేంద్రంలో ఇటీవల స్థానిక సిమెంట్ పరిశ్రమలో ప్రమాదవశాత్తు మునగపాటి సైదులు, పట్టేటి సాయి, రోడ్డు ప్రమాదంలో మరణించిన ఈదర రోహిత్‌రెడ్డి కుటుంబాలను పరామర్శించి వారి చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. వారి కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్, ఆదూరి కిశోర్‌రెడ్డి, అల్లం ప్రభాకర్‌రెడ్డి, దొంగరి వెంకటేశ్వర్లు, ఎంపిటిసి నర్సయ్య, చిలక గురవయ్య, బచ్చలకూరి బాబు, నక్రునాయక్, పి చి న్నరెడ్డి, భీమునాయక్, ఎల్లారెడ్డి, కరీం, గోవిందునాయక్, లూర్థుమారెడ్డి, బాలశౌరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు బంధు కాదు.. భూస్వాముల బంధు ..

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)



తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు పథకం రైతుల కోసం కాదని అది భూస్వాముల బంధు అని హుజూర్‌నగర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన ప్రజాగోస బిజెపి శక్తి కేంద్ర స్ట్రీట్‌కార్నర్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేవిధంగా చూడాలన్నారు. రాష్ట్రంలో అవినీతి, కుటుంబపాలన నడుస్తుందన్నారు. వచ్చే ఎన్నికలలో రాష్ట్రంలో బిజెపి జెండా ఎగరటం ఖాయమన్నారు. ఈ సమావేశంలో ధేనుమకొండ రామరాజు,పులిచింతల ప్రతాప్‌రెడ్డి, గుండెబోయిన వీరబాబు, మస్కుల చంద్రారెడ్డి, శశికళ, ఇంటి రవి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్,బ్రహ్మాచారి, కొండలు, సమీరా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి డిజె కోలాటం పోటీలలో ప్రథమ బహుమతి

హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)



మండలంలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన శ్రీరామాంజనేయ ఆసరా స్వచ్ఛంద సంస్థ నాట్యకళామండలి ఆధ్వర్యంలో కోలాటం పోటీలలో పాల్గొని రూ.13,116లు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ చిమట సైదులు, వైస్ చైర్మన్ మాద్దుల చినమల్లయ్యలను వివిధ ఎన్‌జీవోలు, విన్నపం ఒక పోరాటం రాష్ట్ర అధ్యక్షురాలు చీకూరిలీలావతి, బిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు, ఆర్యవైశ్య మహిళ సంఘం సభ్యురాలు తమ్మన సుజాత,జన చైతన్య ట్రస్ట్ చైర్మన్ పారసాని నాయుడు, జనరల్ సెక్రటరీ శివ, సప్తస్వర కళానాట్యమండలి అధ్యక్షులు కంబాల శ్రీనివాస్, రిటైర్డ్ యూనియన్ ఆనర్ ప్రెసిడెంట్ అంకతి అప్పయ్య, లలిత కళానాట్యమండలి అధ్యక్షులు గొట్టె ముక్కల రాములు, పబ్బతి స్రవంతి, పార నర్సింహారావు, ఎఐవైఎఫ్ మండల కార్యదర్శి నాగేశ్వరరావు తదితరులు అభినందించారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి

మఠంపల్లి ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)



మండలంలోని రఘునాథపాలెం గ్రామానికి చెందిన దేవపంగు అచ్చయ్య ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో ఆదివారం బిఆర్ఎస్‌పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌పార్టీలో చేరిన అచ్చయ్య ఆ పార్టీలో ఇమడలేక తన మాతృసంస్థ అయిన కాంగ్రెస్ పార్టీలోకి రావడం పట్ల ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా అచ్చయ్య మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్, పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నిషియన్స్ ఫెడరేషన్ నూతన కమిటి ఎన్నిక

మఠంపల్లి ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)



మఠంపల్లి మండల తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నిషియన్స్ ఫెడరేషన్ నూతన కమిటి ఎన్నిక ఆదివారం మండల కేంద్రంలోని లక్ష్మీనర్సింహ ఫంక్షన్‌హాల్‌లో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చీకూరి రామచంద్రయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఎలక్ట్రికల్ కార్మికుడు యూనియన్ లో సభ్యత్వం తీసుకొని ప్రభుత్వ భవన నిర్మాణ శాఖలో పేరు నమోదు చేసుకొని సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మండల కమిటి ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షుడుగా పత్తి సైదులు, ప్రధాన కార్యదర్శిగా షేక్ జహంగీర్, ఉపాధ్యక్షుడుగా ఎస్‌కె.హుస్సేన్, కోశాధికారిగా మధు, సహాయ కార్యదర్శిగా సిహెచ్.వెంకన్న, మరో నలుగురిని కార్యవర్గసభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు తోట శ్రవణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు షేక్ జానీపాషా, జిల్లా సహాయ కార్యదర్శి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి ఈవోపై చర్యలు తీసుకోవాలి -బెలిదే అశోక్

యాదగిరిగుట్ట, (ప్రభాతవార్త) :

విదేశాలలో శ్రీయాదాద్రి నరసింహాస్వామి వారి విశిష్టత తెలియజేసేందుకు ఆలయ బృందం వెళ్ళడం జరిగిందని, యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన పూర్వగిరి బ్రహ్మోత్సవాలు జరుగుతుండగా ఆలయ ఈవో ఆస్ట్రేలియా వెళ్ళడం నిర్లక్ష్యకు నిదర్శనమని, ఈ నెలలోనే యాదాద్రి లక్ష్మీనరసింహాస్వామి బ్రహోత్సవాలు ఉన్న విషయం తెలిసిన కానీ ఇంచార్జ్ ఈవోకు వదిలివేసి బాధ్యతలు విస్మరించి ఆస్ట్రేలియా పర్యటన వెళ్ళిన ఈవోపై చర్యలు తీసుకోవాలని యాదగిరి గుట్ట బిజేపీ నాయకులు బెలిదే అశోక్ ఆదివారం ఒక సమావేశంలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ .. ఎంతో పవిత్రంగా భావించే ఉత్సవమూర్తులను అర్చకులు తప్ప మరెవ్వరూ తాకకూడదు కానీ విదేశీ పర్యటనలో ఉన్న అధికారులు కనీస జాగ్రత్తలు తీసుకోలేదన్నారు. ఎవరు పడితే వారు స్వామి వారిని ఎలా తాకుతారని, స్వామివారిని సీట్లో కూర్చోబెట్టి సీటు బెల్ట్ పెట్టడం చాలా అభ్యంతరకరమని, తక్షణమే ప్రభుత్వ శాఖ పరమైనటువంటి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## బి.ఆర్.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు

రాజాపేట, (ప్రభాతవార్త) :



భారత రాజ్యాంగ నిర్మాణ డా.బి.ఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమారా ప్రసాద్‌పై రాజాపేట మండల కేంద్రంలో పోలీసుస్టేషన్‌లో పలు పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు ఆదివారం ఫిర్యాదు చేశారు. ముందుగా రాజాపేటలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి అనంతరం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో బిఎస్‌పీ మండల అధ్యక్షులు కొమ్ము ప్రకాష్, ఎంఆర్‌పిఎస్ రాజాపేట మండల కన్వీనర్, ఇంజ మహేష్, బిఆర్ఎస్ కేవీ నియోజకవర్గ నాయకులు మోత్కుపల్లి నవీన్, మొర్రి యాకయ్య, బిఎస్‌పీ నాయకులు వెంకటాపురం అశోక్, జంగ శ్రీకాంత్, చెవిటి ప్రవీన్, బిఆర్ఎస్ మండల నాయకులు గంధమల్ల సురేష్ ఇంజ కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## మంటిస్సోరి స్కూల్‌పై ఆర్‌జేడీకి సీఆర్‌వో ఫిర్యాదు

రాజాపేట, (ప్రభాతవార్త) :



రాజాపేట మండల కేంద్రంలో మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నిబంధనలను విస్మరించి డబ్బులు దండుకుంటూ పిల్లలను, తల్లిదండ్రులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆర్‌జేడీకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆదివారం ప్రధాన కార్యదర్శి బొద్దుల నగేష్ వివరాలు తెలుపుతూ ఫిర్యాదు చేసి నెలలు దాడుతున్నప్పటికి స్పందించకపోవడం సబబు కాదని, మరుగుదొడ్లు, మూత్రశాలలు, క్రీడామైదానం, టీచర్స్ అసోసియేషన్, తల్లిదండ్రులు కమిటీ లేకపోవడం, ఫైర్ సిస్టం లేకపోవడం, అపరిశుభ్రత నెలకొనడం ఉన్నాయన్నారు. గతంలో ఈ విషయంపై సర్వసభ్య సమావేశంలో ఫిర్యాదు చేసి ఆందోళన చేయగా ఒప్పందాలను కూడా పక్కన పెట్టినట్లు ఆయన తెలిపారు. తల్లిదండ్రులపై తప్పుడు ప్రచారాలు చేస్తూ యాజమాన్యం విద్యపై కనీస శ్రద్ధ కూడా చూపడం లేదని ఆరోపించారు. పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు.

# ముప్పిడి రాజమ్మ-కిష్టయ్యల స్మారకార్థం నాగేపల్లిలో ఉచిత వైద్య శిబిరం

*రామగిరి,ఫిబ్రవరి12,ప్రభాతవార్త*

మండలంలోని నాగేపల్లి గ్రామంకు డాక్టర్ ముప్పిడి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వ పాఠశాల్లో గ్రామా ప్రజలకు ఉచితంగా వైద్యాసేవలందించి తగు మందులను అందించారు. వివరాల్లోకి వేళ్ళితే నాగేపల్లి గ్రామంకు చెందని ముప్పిడి రాజమ్మ-కిష్టయ్యల జ్ఞాపకార్థం వారి మనుమడు డాక్టర్ ముప్పిడి అనిల్‌కుమార్ కష్టపడి వైద్యవిద్యాను అభ్యాసించి వైద్యా వృతిలో కొనసాగుతున్నాడు. ఈక్రమంలో వారి తాత, నానమ్మల గుర్తుగా గ్రామంకు ఏదైనా చేయాలనే గొప్ప ఆలోచనను వారి తండ్రికి వివరించారు. ఈక్రమంలో తన ఆలచన గ్రామంలోని ప్రజల అవసరం తీర్చేలా ఉండాలనే తండ్రి ముప్పిడి శంకర్ సూచనలతో కియా ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచితంగా వైద్యశిబిరంను నిర్వహించారు. ఈక్రమంలో గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేస్తున్నారు. వివిధ ఆరోగ్య



సమస్యలపై గ్రామస్తులు శిబిరంకు తరలివచ్చారు. ఈక్రమంలో ఈశిబిరంలో పాల్గోన్న దంత, ఛాతి, గొంతు, స్త్రీ ప్రసూతి, తదితర సంబంధిత వైద్యాధికారులు తగు పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. అలాగే శిబిరంకు వచ్చే ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా గ్రామా సర్పంచ్ కొండవేన ఓదేలు ఏర్పాట్ల పరీక్షించారు. అంతకముందు ఈ శిబిరంను ఎంపిపి ఆరేళ్ళి దేవక్క, జెడ్పీటీసీ మ్యాదర బోయిన శారధలు సందర్శించి శిబిరం నిర్వహిస్తున్న ముప్పిడి అనిల్‌కుమర్‌ను అభినందించారు. ఈఉచిత వైద్య శిబిరంలో వైద్యులు ముప్పిడి గ్రీష్మిక, పుల్లెల కీర్తన, పుల్లెల రాంజేంద్ర ప్రసాద్, తదితర వైద్యులు పాల్గోన్ని గ్రామా ప్రజలకు సేవలందించారు. ఈగొప్ప ఆలోచనతో ముం దుకు వచ్చి ఉచితంగా వైద్యసేవలందిచడంకు కృషి చేసిన నాగేపల్లి గ్రామంకు డాక్టర్ ముప్పిడి అనిల్‌కుమార్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్రంలో అందని ద్రాక్షలా రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్

### -- తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా కమిటి సభ్యులు చెల్పూరి రాములు

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



తెలంగాణ రాష్ట్రంలో రైతులకు అందించే ఉచిత విద్యుత్ అందని ద్రాక్షల మారిందని తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా కమిటి సభ్యులు చెల్పూరి రాములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో ఎప్పటిలాగే డిసెంబర్, జనవరి మొదటి వారంలో నాట్లు వేయడం జరిగిందని, రైతాంగానికి వాతావరణం అనూకూలించక మొగి పురుగు వచ్చి చాలా ఇబ్బందులు పడుతూ పురుగు మందులు ఫర్టిలైజర్ పెట్టుబడి రెట్టింపు అయిందన్నారు. ఇప్పుడిప్పుడే పొలాలు కోలుకున్నాయని సంతోషపడే తరుణంలో రైతాంగం పై మరొక పిడుగు, కరెంటు కోత మొదలైందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెబుతుంది కానీ నేడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా కరెంటు కోతలు అసలు కరెంటు ఎప్పుడు వేస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని అయోమయ పరిస్థితి ఉందని, రైతాంగం విద్యుత్ అధికారులను అడుగుతే అసలు మాకే తెలియదు. కరెంట్ వచ్చినప్పుడే ఇస్తామని చెప్పడం జరుగుతుందని అన్నారు. నేడు పంట పొలాలు పొట్ట దశకు వచ్చి ఉన్నాయని కరెంటు కోతలతోటి పొట్ట దశకు వచ్చిన పొలాలు ఎండిపోతున్నాయని వెంటనే రాష్ట్ర సిఎం కేసీఆర్ స్పందించి రైతాంగానికి నాణ్యమైన 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవలని కోరారు.

## సిఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర విప్‌గా నియమించిన తెలంగాణ సిఎం కేసీఆర్ కు ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం సిఎం కేసీఆర్ ను మర్యాద పూర్వ కంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.... నాపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియమించిన సిఎం కేసీఆర్ కు జీవితాంతం రుణపడి ఉంటామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అదే విధంగా తన నియామకానికి సహకరించిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటిఆర్ ను ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ను, రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ రావులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు.

## ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులను ఘనంగా సన్మానించిన జాతీయ కళారత్న అవార్డు గ్రహీత ప్రభు

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట ప్రెస్‌క్లబ్ టియుడబ్ల్యూజె (ఐజెయు) అధ్యక్షులుగా నర్సిని



శ్రీనివాస్ ఏకగ్రీవంగా నాలుగు సార్లు ఎన్నికైన విషయం తెలిసింది. ప్రధాన కార్యదర్శిగా దూలం ఆంజనేయులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జాతీయ కళారత్న అవార్డు గ్రహీత ప్రభాకర్ ( ప్రభు ) ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నర్సిని శ్రీనివాస్, దూలం అంజిలను ఘనంగా శాలువాలు కప్పి సన్మానించారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నర్సిని శ్రీనివాస్ ఇన్నాళ్ల పాటు పడుతూ వచ్చాడని, ఇప్పుడు కూడా నూతన కార్యవర్గం జర్నలిస్టలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ఎండి. నసీరోద్దిన్, ఎండి. రియాజుద్దిన్ బాబా, మధు, సంపత్, డాక్టర్ రాజేశ్వర్ రావు, రాచపల్లి శ్రీనివాస్ (సియం) పాల్గొన్నారు.

## బండ ప్రకాష్, పాడి కౌశిక్ రెడ్డి లకు శుభాకాంక్షలు తెలిపిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



తెలంగాణ రాష్ట్ర శాసన మండలి వైస్ చైర్మన్‌గా నియమితులైన ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ను రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియమితులైన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిలను జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, జమ్మికుంట, హుజురాబాద్, వీణవంక, ఇల్లందకుంట ఎంపిపిలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, జమ్మికుంట ఎంపిపి దొడ్డె మమత ప్రసాద్, హైదరాబాద్ ఎంపిపి రాణి సురేందర్ రెడ్డి, వీణవంక ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, ఇల్లందకుంట ఎంపిపి సరిగొమ్ముల పావణి వెంకటేష్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండోలో కోరుట్ల యువకుల ప్రతిభ

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*



జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన తైక్వాండోల కలర్ బెల్ట్ ఆఫ్ గ్రేడింగ్ టెస్ట్‌లో కోరుట్ల యువకులు కొక్కుల రాజేష్ మార్షల్ ఆర్ట్స్‌లో రెడ్ వన్ బెల్ట్‌ని సాధించారు. తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ సంతోష్ బెల్ట్‌ని ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు గంగారావు, కరీంనగర్ జిల్లా కార్యదర్శి సంతోష్, కోరుట్ల మాస్టర్ నావనంది రమేష్, విజయ్‌లు పాల్గొన్నారు.

## బాలయ్యపల్లి గ్రామశాఖ అధ్యక్షుడిగా గోదరి సంతోష్ నియామకం

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*



తిమ్మాపూర్ మండలం బాలయ్యపల్లి గ్రామ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటిని మండల అధ్యక్షుడు పారునంది జలపతి ఆధ్వర్యంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోదరి సంతోష్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, గౌరవ అధ్యక్ష, సలహాదారులుగా దుర్గం హరీష్, కార్యదర్శులుగా కామేడి రమేష్, గోదారి సతీష్, కోశాధికారిగా గోలి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి దుర్గం అక్షయ్ కుమార్, గోలి కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా దుర్గం కృష్ణయ్య, జాడి శ్రీనివాస్, దుర్గం ఓదయ్య, దుర్గం శ్రీహరి, దుర్గం రాజమౌళి, కామేర అభిషేక్, కామేర చంద్రం తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు వంతడపుల సంపత్, జిల్లా సహాయ కార్యదర్శి కోయడ మురళి, నియోజకవర్గం అధ్యక్షులు గంగిపల్లి సంపత్, మండల సలహాదారులు దుర్గం రాజమల్లయ్య, మండల ఉపాధ్యక్షులు తూర్పాటి అజయ్, రోడ్డ రమేష్, ప్రచార కార్యదర్శి ఆలవాల సంపత్, కవ్వంపల్లి సంపత్, గోదారి కనుకయ్య, గ్రామానికి చెందిన పలువురు అంబేద్కర్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## శాసన మండలి డిప్యూటీ చైర్మన్‌ను కలిసిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*

తెలంగాణ ముదిరాజ్ మహా సభ రాష్ట్ర అధ్య క్షులు, ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ముదిరాజ్ శాసన మండలిలో ఆదివారం డిప్యూటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ సీకారోత్సవ వం ప్ర‌ోత్స వం లో ముదిరాజ్ వసంఘం రామగుండం అధ్యక్షులు జిట్టవేన ప్రశాంత్ ఆధ్వర్యంలో రామగుండం నియోజక వర్గం నుంచి అధిక సంఖ్యలో కుల బాంధవులు పాల్గొన్నారు. ప్రమాణీ స్వీకారోత్సవం అనంతరం రామగుండం నియోజక వర్గ ముదిరాజ్



సంఘం పక్షాన వారు ఆయనను హైదరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ సదర్భంగా శాలువా కప్పి, పూలబొకే అందజేసి ఘనంగా సన్మానించారు. కలిసిన వారిలో ముదిరాజ్ సంగం గౌరవ అధ్యక్షులు, కార్పొరేటర్ సాగంటి శంకర్, ఎంపిటిసి మస్కం శ్రీనివాస్, సర్పంచ్ బాదరవేన స్వామి, ఉపాధ్యక్షులు దండు రవీందర్, రాగం గంగాధర్, రాష్ట్ర నాయకులు జగదీష్, శ్రీనివాస్, నాయకులు మధూకర్, మధు తదితరులున్నారు.

# అభివృద్ధి పనులు తక్షణం పూర్తి చేయాలి

**- ఎంపిపి చిలుక రవీందర్**

చొప్పదండి ప్రభాతవార్త:



మండలంలోని మన ఊరు మన బడి సిసి రోడ్ల ఇతర అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసుకోవాలని ఎంపిపి చిలుక రవీందర్ అన్నారు. ఆదివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డా. బి.ఆర్. అంబేద్కర్ సమావేశ మందిరంలో ఎంపిపి చిలుక రవీందర్ అద్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశం లో ఆయన మాట్లాడుతూ పూర్తైన పనులను వేగంగా రికార్డు చేసి ఇంజనీరింగ్ అధికారులు బిల్లులు చెల్లించాలని అదేశించారు. మండలంలో దోమల మందు పిచికారి చేయించి విష జ్వరాలు అరికట్టెలా సర్పంచ్‌లు మరిన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సభలో పలు విషయాలపై ఆసక్తికరమైన చర్చలు జరిగాయి. మండలంలోని సర్వసభ్య సమావేశంలో సభ్యులు మండలంలోని పలు సమస్యలు ప్రస్తావించడంతో సర్వ సభ్య సమావేశం వాడి వేడిగా జరిగింది. రైతుబందు అరకోరగా కొంతమందికి మాత్రమే ఇచ్చారని, డ్రిప్ స్రింక్లర్ యూనిట్లు ఎందుకు కేటాయించడం లేదని, మహిళా సంఘాల్లో అర్హత ఉన్న మహిళలకు రెండు లక్షల రుణ సహాయం చేసే అవకాశం ఉన్న మహిళా సంఘాల అధికారులు ఎందుకు శ్రదనద వహించి రుణవితరణ చేయడం లేదని ఎంపిటిసిల ఫోరం అద్యక్షులు సింగిరెడ్డిక్రిష్టారెడ్డి ప్రశ్నించారు. అసరా పెన్షన్ పొందుతున్న భర్త చనిపోయిన మహిళలకు, వితంతు పెన్షన్లు వెంటనే ఇస్తున్నమని చెబుతున్న ప్రభుత్వం ఆచరణలో మాత్రం కొర్రిలు వేస్తూ అడ్డంకులు సృష్టిస్తున్నదని గుమ్లాపూర్ రాగంపేట ఎంపిటిసిలు బత్తుల లక్ష్మినారాయణ, సింగిరెడ్డి కృష్ణారెడ్డిలు ద్వజమెత్తారు. పలు అంశాలపై సభ్యులు పలు తీర్మాణాలు చేశారు. పలు అభివృద్ధి పనులు చేయాలని ఈ సమావేశంలో తీర్మాణించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఇనుకొండ స్వరూపరాణి, పంచాయితి రాజ్ డిఇ, ఏఇ, సర్పంచ్‌లు కొత్తపల్లి రామకృష్ణ, పెద్దిశంకర్, ఎంపిటిసి సభ్యులు, కూకట్ల తిరుపతి, కట్టెకొల తార, వైద్య, విద్య, విద్యుత్ మిషన్ భగీరథ, పశు సంవర్ధక తదితర మండల స్థాయి అధికారులు, కార్యాలయ సిబ్బంది నారోత్తం రెడ్డి, హరికృష్ణ, శ్రీనివాస్‌లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి కన్వీనర్‌గా వడ్లూరి సుధాకర్

చొప్పదండి ప్రభాతవార్త:



జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరీరక్షణ సమితిచొప్పదండి మండల శాఖకన్వీనర్‌గాపట్టణానికి చెందిన వడ్లూరి సుధాకర్‌ను నియామకం చేశారు. ఈ మేరకు జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి లక్ష్మణ్ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా సంఘ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన వారికి వడ్లూరి సుధాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## గుండెపోటుతో యువకుడు మృతి

హుజూరాబాద్, ప్రభాతవార్త :



పట్టణంలోని కాకతీయ కాలనీకి చెందిన సబ్బని వరుణ్‌రాజ్ (28) అనే యువకుడు ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... సబ్బని శ్రీమతి - రాజేందర్‌ల రెండవ కుమారుడు వరణ్‌రాజ్‌కు సుమారు 11 గంటల సమయంలో గుండెపోటుతో ఇంట్లోనే మృతి చెందినట్లు తెలిపారు.

## వీణవంకలో బిఆర్ఎస్ నేతల సంబరాలు

వీణవంక, ప్రభాత వార్త:



సిఎం కేసీఆర్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డికి శనివారం విప్‌గా నియమించడంతో ఆదివారం వీణవంక మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు పాల్గొని టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవ రెడ్డి, వీణవంక సర్పంచ్ నీల కుమార్, మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డిలు మాట్లాడుతూ.... రాబోయే ఎన్నికల్లో కౌశిక్ ను మనమంతా ఎమ్మెల్యేగా గెలిపించి మంత్రిగా చూడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల జిల్లా సంఘం అధ్యక్షులు నాగిడి సంజీవ రెడ్డి, సర్పంచులు బండారి ముత్తయ్య, సారయ్య, కోమల్ రెడ్డి, మర్రి వరలక్ష్మి స్వామి, ఎంపిటిసి రజిత పుల్లారెడ్డి, జిల్లా రెడ్డి సంఘం నాయకుడు నల్ల కొండాల్ రెడ్డి, ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్, విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షులు వూట్ల దేవయ్య, కార్యదర్శి రాజ్ కుమార్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గీత పూర్వ విద్యార్థుల సమావేశం

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని గీతా విద్యాలయం ఉన్నతపాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళానాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ మేరకు పట్టణంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. 1995-96 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని అప్పుడు వారికి చదువు బోదించిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గుర్రం ఆనందరెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఎందరో ఉన్నత స్థానంలో ఉన్నారని అన్నారు. విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడమే ధ్యేయంగా తమ పాఠశాల పనిచేస్తుందని ఈ పూర్వ విద్యార్థులను చూస్తే ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని అన్నారు. ఈసందర్బంగా విద్యార్థులు ఉపాధ్యాయులు అందరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గుర్రం ఆనందరెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు సిరిపురం ఆనందం, జమ్మికుంట తహసీల్దార్ రాజేశ్వరి, కరీంనగర్ పోస్టుమాస్టర్ అనుమల్ల రాంచంద్రం, దండేక్రిష్ణ, శ్రీదర్, శ్రీనివాస్, వెంకటనర్సయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.


## వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర బిజెపి చీఫ్ బండి సంజయ్

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రంకు చెందిన పిఎంపి శంకర్ కూతురు వివాహం ఆదివారం మల్యాల మండలం ముత్యంపేటలోని ఫంక్షన్ హాల్‌లో జరగగా, ఈ కార్యక్రమానికి రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే శోభ, బిజెపి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రావు, నాయకులు రవీందర్ రెడ్డి, శైలేందర్ రెడ్డి, బొట్ల ప్రసాద్, శ్రావణ్ రెడ్డి, ఎంపిటిసి రాచర్ల రమేష్, గుండేటి గంగారంతో పాటు పలువురు బిజెపి నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ చీఫ్ విప్, విప్‌లను కలిసిన ఎంపిపి

వీణవంక, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర సిఎం కేసీఆర్ శనివారం ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు కు చీఫ్ విప్‌గా, విప్‌గా ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌లను నియమించడంతో ఆదివారం వారి వారి నివాసాల్లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యుత్ షాకుతో గేదె మృతి

రామగిరి,ఫిబ్రవరి12,ప్రభాతవార్త



మండలంలోని కల్వచర్ల (గోకుల్‌నగర్) గ్రామంకు ఒర్రె హరిష్‌కు చెందిన బర్రె విద్యుత్‌ఘాతంతో ఆదివారం మృతి మరణించింది. బాధితుడు తెలిపిన వివరాల్లోకి వేళ్ళితే రోజులాగే శనివారం రాత్రి ఇంటి దగ్గర గల షెడ్డులో మేతవేసి కట్టి వేయడం జరిగిందని తెలిపారు. ఈక్రమంలో ఆషెడ్డులో ఏర్పాటు చేసిన లైట్ విద్యుత్ తీగకు రాత్రి బర్రె తగిలి మృతి చెంది వుంటుందన్నారు. ఈక్రమంలో ఆదివారం బర్రె మృతిని చూసిన బాధితుడు బోరున విలపించాడు. మరణించిన గేదె విలువ సుమారుగా రూ.60వేలు వుంటుందని గ్రామంలోని రైతులు, స్థానికులు, గ్రామా సర్పంచ్ గంట పద్మ అన్నారు. ఈక్రమంలో ప్రభుత్వపరంగా బాధితున్ని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

## పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న జెడ్పీ చైర్మెన్

రామగిరి,ఫిబ్రవరి12,ప్రభాతవాం



మండలంలోని బేగంపేట్ గ్రామంలో నూతంగా నిర్మించిన పెద్దమ్మతల్లి ఆలయంలో విగ్రహంను గ్రామస్తులు ఆదివారం ప్రతిష్ఠాపన చేశారు. ఈక్రమంలో జిల్లా పరిషత్తు చైర్మెన్ పుట్ట మధుకర్-శైలజ (మంథని మునిపాల్ చైర్మెన్)దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలను చేశారు. గ్రామంలోని ప్రజలదరు సుఖ:సంతోషాలతో ఉండాలని అదే విధంగా పాడిపంటలు సంమృద్ధిగా పండాలని వేడుకున్నారు. అదే విధంగా రామగిరి ఎంపిపి ఆరేళ్ళి దేవక్క దర్శించుకొని ప్రత్యేకాపూజలను చేశారు. ఈకార్యక్రమంలో వారి వేంట గ్రామా సర్పంచ్ బుర్ర పద్మ, తదితరులు నాయకులున్నారు.

## ప్రభుత్వ విప్ కౌశిక్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన హుజూరాబాద్ నాయకులు

హుజూరాబాద్, ప్రభాతవార్త :



ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా నియమితులైన సందర్భంగా హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు ఆదివారం హైదరాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డికి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ ఎంపిపి రాణి - సురేందర్‌రెడ్డి, వీణవంక ఎంపిపి ముసిపట్ల రేణుక - తిరుపతి, ఇల్లంతకుంట ఎంపిపి పావని వెంకటేష్ , జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వర్‌రావు, సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్,బిఆర్ఎస్ నాయకులు దేశిని కోటి, కౌన్సిలర్లు దిలీప్, వీరన్న తదితరులు ఉన్నారు.

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

వేములవాడ, ప్రభాతవార్త :

ఉరివేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘన వేములవాడలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పట్టణంలోని మార్కెట్ ఏరియాలో నివసిస్తున్న కవ్వాల విక్రమ్(35) అనే వ్యక్తి ఆర్థిక ఇబ్బందులతో మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని సోదరుడు కవ్వాల సుమన్ దరఖాస్తు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## విహారయాత్రలో జ్ఞాన సంపద

రామడుగు ప్రభాతవార్త:



విద్యార్థులకు విజ్ఞాన విహారయాత్రలతో జ్ఞాన సంపద పెరుగుతుందని సరస్వతి హైస్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని వెలిచాల సరస్వతి ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులు చొప్పదండి సరస్వతి టెంపుల్,లక్ష్మీపూర్ గాయత్రి పంప్‌హౌస్‌ను ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చారిత్రక ప్రదేశాలను నేరుగా సందర్శించి వాటి చరిత్రను తెలుసుకోవడం ద్వారా తెలియని విషయాలు చాలావరకు తెలుస్తాయన్నారు. గాయత్రి పంప్‌హౌస్ మోటర్ల పనితీరును గురించి ఇంజనీర్లను అడిగి తెల్సుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలను దగా చేస్తున్న ప్రభుత్వం

రామడుగు ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను మాయమాటలతో టీఆర్ఎస్ ప్రభుత్వం దగా చేస్తుందని బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణవిమర్శించారు. ఆదివారం మండలంలోని దత్తోజిపేట వెంక్రటాపుపల్లి కిష్టంపల్లి గ్రామాల్లో బూత్ కన్వీనర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇవ్వడంతో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గసభ్యులు పొన్నం శ్రీనివాస్ గౌడ్, అనిల్, లక్ష్మారెడ్డి, ఎల్లయ్య, అనంతరెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు

## లక్ష్యసాధనకు సులువైన మార్గాలు ఎంచుకోవాలి

నడిగూడెం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

విద్యార్థులు ప్రణాళికాబద్దంగా చదువుకోవాలని, ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు సులువైన మార్గాలను ఎంచుకోవాలని విజయీభవ ట్రస్టు వ్యవ స్థాపకులు, సైకాలజిస్టు చారుగండ్ల రాజశేఖర్ అన్నారు. స్థానిక కెజిబివి పాఠశాలలో ఆదివారం విజయీభవ ట్రస్టు ఆధ్వర్యంలో పరీక్షలను ప్రేమించు ఉన్నతంగా జీవించు అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ లాఫింగ్ థెరపీ, యోగా, ఆరోగ్య సూత్రాలు, నిద్ర ఆవశ్యకత, ఏకాగ్రత, మేధా సంపత్తిని పెంచుకునే మార్గాలు తెలియజేశారు. జీవితంలో విద్యాభ్యాసం, పరీక్షలు సహజమని, పరీక్షలను ఆనందంగా రాయాలన్నారు. ప్రతి విద్యార్థి 10 జిపిఎ సాధించేందుకు కృషి చేయా లన్నారు. సానుకూల దృక్పథం, పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ అప్పారావు, ఎస్ఓ వెంకట రమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర బిజెపి చీఫ్ బండి సంజయ్

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రంకు చెందిన పిఎంపి శంకర్ కూతురు వివాహం ఆదివారం మల్యాల మండలం ముత్యంపేటలోని ఫంక్షన్ హాల్‌లో జరగగా, ఈ కార్యక్రమానికి రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే శోభ, బిజెపి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రావు, నాయకులు రవీందర్ రెడ్డి, శైలేందర్ రెడ్డి, బొట్ల ప్రసాద్, శ్రావణ్ రెడ్డి, ఎంపిటిసి రాచర్ల రమేష్, గుండేటి గంగారంతో పాటు పలువురు బిజెపి నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఛలో జగిత్యాలకు రెడ్డి

## ఐక్య వేదిక మద్దతు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లాకు చెందిన జలపతిరెడ్డి కుటుంబానికి సరియైన న్యాయం జరిగేంత వరకు తెలంగాణ రెడ్డి ఐక్యవేదిక తోడుగా నిలుస్తుందని రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగు సంతోష్‌రెడ్డి అన్నారు.జగిత్యాల జిల్లా రెడ్డి జన సంక్షేమ సంఘం వారు ఇచ్చిన ఛలో జగిత్యాల-ఛలో కలెక్టరేట్ కార్యక్రమానికి తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని అన్నారు.రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగు సంతోష్‌రెడ్డి మాట్లాడుతూ సోమవారం జలపతిరెడ్డి కుటుంబానికి అండగా జరుగుతున్న ఛలో జగిత్యాల కార్యక్రమంలో ప్రత్యేకంగా పాల్గొని మద్దతు ఇవ్వాలని నిర్ణయించారు.ఈ మేరకు రాష్ట్ర ముఖ్య నాయకులు,జిల్లా అధ్యక్షుడు ఆ కార్యక్రమంలో పాల్గొని అండగా ఉండాలని తెలియజేశారు.అవసరమైతే జలపతిరెడ్డి కుటుంబంకు న్యాయం జరిగేంత వరకు రెడ్డి ఐక్యవేదిక పక్షాన అన్ని సంఘాలను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నంది తిరుపతిరెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి ఐక్యవేదిక నలవెళ్లి కరుణాకర్‌రెడ్డి,స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ తదితరులు ఉన్నారు.

## ఆర్ఎంపిల కార్యవర్గం ఎన్నిక

నడిగూడెం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

మండల కేంద్రమైన నడిగూడెంలో ఆదివారం ఆర్ఎంపి వైద్యులు సమావేశమై మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు భుజంగరావు, ప్రధాన కార్యదర్శి వెంకన్నగౌడ్ సమక్షంలో నూతన కార్య వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఆర్ఎంపిల అధ్యక్షుడిగా తాళ్ల పెల్లి భాస్కర్‌గౌడ్, గౌరవాధ్యక్షుడు వి. లక్ష్మీనారాయణగౌడ్, ఉపాధ్యక్షుడు కె. రమేష్, ప్రధాన కార్యదర్శి ఉపేందర్, కోశాధికారి నవీన్, ఆర్గనైజింగ్ కార్య దర్శి నగేష్, సభ్యులను ఎన్నుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి మెరు గైన వైద్య సేవలను అందిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రభుత్వం ఆర్ ఎంపిలను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటప్పయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా యలకా శ్రీలతరెడ్డి

మునగాల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన యలకా శ్రీలతరెడ్డిని మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమిస్తూ మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి ఆదివారం నియమిస్తూ నియామక పత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా శ్రీలతరెడ్డి మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, మహిళల హక్కుల సాధన కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, నాయకులు బచ్చు అశోక్, కొలిశెటి బుచ్చి పాపయ్య, పాలపాటి ప్రవీణ్‌కుమార్, సుంకర పిచ్చయ్య, నాగేశ్వరరావు, గోదేశి నరేష్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే

జగిత్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రైతు గడ్డం జలపతిరెడ్డి,వారి ఇద్దరు కుమారైలు ఇటీవల ఆత్మహత్య చేసుకొని మరణించగా వారి భార్య కవిత,కూతురు జస్మితని పరామర్శించి,ప్రభుత్వ పరంగా అండగా ఉంటామని,న్యాయం చేస్తామని తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.వెంట గ్రామ నాయకులు,మండల నాయకులు తదితరులు ఉన్నారు.50 వేలు జస్మిత చదువుల నిమిత్తం ఆర్థిక సహాయంగా అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.

## ప్రజావాణి రద్దు


### జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఈనెల 13వ తేదినా సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా తెలిపారు.ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటనలో విడుదల చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఈనెల 14వ తేదినా కొండగట్టుకు వస్తున్న సందర్భంగా జిల్లా యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్న దృష్ట్యా నేటి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు.జిల్లా ప్రజలు విషయాన్ని గ్రహించి సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## భోజనశాల నిర్మాణానికి రూ. 25 వేలు విరాళం


నడిగూడెం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి దాత ముందుకొచ్చి ఆదివారం విరాళం ప్రక టించారు. మండలంలోని కాగిత రామ చంద్రాపురం గ్రామానికి చెందిన బండారు సురేష్, ధనలక్ష్మి దంపతులు రూ. 25 వేలు విరాళం అందజేసినట్లు ట్రస్టు అధ్యక్షుడు మండవ వెంకటేశ్వ రావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, గౌరవ సలహాదారులు పసుపులేటి భిక్షం తెలిపారు. దాతను అభినందించారు. ఎంతో మంది దాతలు ముందుకు వచ్చి భోజనశాల నిర్మాణానికి సహకరించడం సంతోషంగా ఉందన్నారు.

## పాదయాత్రకు తరలిన కార్మికులు

నడిగూడెం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యల పరిష్కా రంలో భాగంగా జనగామ జిల్లా పాలకుర్తిలో ఆదివారం చేపట్టిన పాదయాత్రకు మండ లం నుండి గ్రామ పంచాయితీ కార్మికులు తరలి వెళ్లారు. సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న ఆధ్వర్యంలో కార్మికులు స్థానికంగా ర్యాలీ నిర్వహించి పాదయాత్రలో పాల్గొన్నారు. ప్రభుత్వం స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని వెంకన్న డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు సిహెచ్. నాగరాజు, వెంకన్న, పాషా, హుస్సేన్, శ్రీకాంత్, నాగభూషణం, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలకు నీరందించడమే ప్రభుత్వ లక్ష్యం

అనంతగిరి, ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వమని పంట పొలాలకు పూర్తి స్థాయిలో నీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గింజుపల్లి రమేష్ అన్నారు. ఖానాపురం, లక్ష్మీపురం గ్రామాల్లోని రైతులు నీరు అందక గత రెండు రోజులుగా ఇబ్బంది పడిన మాట వాస్తవమేనని, నడిగూడెం మండలం చాకిరాల వద్ద కాలువ మరమ్మత్తుల్లో భాగంగా నీటిని తక్కువగా వదులుతూ ఉండడంతో పూర్తి స్థాయిలో నీరు అందలేదని ఆయన తెలిపారు. ఇదే విషయమై స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ దృష్టికి తీసుకువెళ్లామని వెంటనే ఆయన సంబంధిత అధికారులకు చరవాణిలో మాట్లాడి పనులు ఆలస్యం కావడానికి



గల కారణం తెలుసుకుని ఎట్టి పరిస్థితుల్లో నేడు పూర్తి స్థాయిలో మరమ్మత్తులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లుగా తెలిపారు. తప్పకుండా పనులు పూర్తి అయిన వెంటనే నీటిని విడుదల చేస్తారని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వాలు రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని బిఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ రైతులకు ఇబ్బంది కలిగితే వెంటనే స్పందించి సమస్యను వెంటనే పరిష్కరిస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రైతులకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని వారి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పంటకు పెట్టుబడి ఇచ్చిన ప్రభుత్వం, రైతు భీమా, రైతుబంధు, ఉచిత కరెంట్‌తో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ప్రభుత్వం దేశంలో తెలంగాణ ప్రభుత్వమే అని ఆయన అన్నారు. సమస్యను వెంటనే స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్, స్థానిక నాయకులు గ్రామస్తులు అభినందించారు.

# సిఐటియు పోరాటా ఫలితంగానే వేతనాల పెంపు

కోదాడ టౌన్, ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)

సిఐటియు పోరాటాల ఫలితంగానే రాష్ట్రంలో మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం పెంచారని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మిట్టగణుపుల ముత్యాలు అన్నారు. ఆదివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన మధ్యాహ్న భోజన వర్కర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది మధ్యాహ్న భోజన కార్మికులు అతి తక్కువ వేతనంతో పిల్లలకు భోజనం వడ్డిస్తున్నారని ఈ తరుణంలో కార్మికులను ఐక్యం చేసి అనేక ఉద్యమాలు చేసిన ఫలితంగా ప్రభుత్వం కార్మికులకు రూ. 3 వేలు వేతనం ఇస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. సిఐటియు పోరాటాల ఫలితంగానే కార్మికులకు వేతనాలు పెరిగాయన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవోను వెంటనే అమలు చేయాలన్నారు. వేతనంతో పాటు గుడ్డుకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి విద్యార్థుల మెను చార్జీలు పెంచాలని, ఉచితంగా గ్యాస్ పంపిణీ చేసి ప్రభుత్వం నుండి కార్మికులకు గుర్తింపు కార్డులు, వంట షెడ్లను నిర్మాణం చేయాలని వారు అన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను



వెంటనే విడుదల చేయాలని, వేతన జీవో అమలయ్యేంత వరకు పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో సంఘం పట్టన అధ్యక్షురాలు గురజాల తిరుపతమ్మ, కార్యదర్శి సుంకర అన్నపూర్ణమ్మ, రామానుజమ్మ, కార్యదర్శి పుష్ప, సావిత్రి, బుజ్జి, వెంకటరమణ, సుజాత, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వరసిద్ది వినాయక దేవాలయ వార్షికోత్సవం

కోదాడ రూరల్, ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)

పట్టణంలోని భవానినగర్‌లో గల వరసిద్ది వినాయక స్వామి దేవాలయం మూడవ వార్షికోత్సవం భక్తజన సమూహంలో కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు కన్నుల పండుగగా జరిపారు. వేకువజాము నుండే స్వామి వారికి పంచామృతాభిషేకాలు, గణపతి పూజ, పుణ్యాహవచనం, లక్ష్మీగణపతి, నవగ్రహ హోమాలు, పూర్ణాహుతి వంటి కార్యక్రమాలు భారీగా భక్తుల నడుమ నిర్వహించారు. కాగా ఆలయ వార్షికోత్సవానికి ఎంపిపి చింతా కవితారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ అధ్యక్షుడు తుమ్మలపల్లి అజంతా భాస్కర్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం స్వామి వారికి



అరకిలో వెండిని అక్కిరాజు ప్రసాద్, సమత దంపతులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రమీల శ్రీపతిరెడ్డి, హాజీనాయక్, వేమూరి సత్యనారాయణ, ధనాల వెంగయ్య, ముత్తవరపు రమేష్, షేక్ రహీం, రాధాకృష్ణ, గోపాల్, నాగేశ్వరరావు, నర్సిరెడ్డి, సీతారామయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ప్రసాద్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్రకు తరలిన కార్మికులు

నడిగూడెం, ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)



గ్రామపంచాయితీ కార్మికుల సమస్యల పరిష్కారంలో భాగంగా జనగామ జిల్లా పాలకుర్తిలో ఆదివారం చేపట్టిన పాదయాత్రకు మండలం నుండి గ్రామపంచాయితీ కార్మికులు తరలివెళ్లారు. సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న ఆధ్వర్యంలో కార్మికులు స్థానికంగా ర్యాలీ నిర్వహించి పాదయాత్రలో పాల్గొన్నారు. ప్రభుత్వం స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని వెంకన్న డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు సిహెచ్. నాగరాజు, వెంకన్న, పాషా, హుస్సేన్, శ్రీకాంత్, నాగభూషణం, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా యలకా శ్రీలతరెడ్డి

మునగాల, ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన యలకా శ్రీలతరెడ్డిని మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమిస్తూ మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి ఆదివారం నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీలతరెడ్డి మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, మహిళల హక్కుల సాధన కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, నాయకులు బచ్చు అశోక్, కొలిశెటి బుచ్చి పాపయ్య, పాలపాటి ప్రవీణ్‌కుమార్, సుంకర పిచ్చయ్య, నాగేశ్వరరావు, గోదేశి నరేష్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



# భోజనశాల నిర్మాణానికి రూ. 25 వేలు విరాళం

నడిగూడెం, ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)



స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి దాత ముందుకొచ్చి ఆదివారం విరాళం ప్రకటించారు. మండలంలోని కాగిత రామ చంద్రాపురం గ్రామానికి చెందిన బండారు సురేష్, ధనలక్ష్మి దంపతులు రూ. 25 వేలు విరాళం అందజేసినట్లు ట్రస్టు అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, గౌరవ సలహాదారులు పసుపులేటి భిక్షం తెలిపారు. దాతను అభినందించారు. ఎంతో మంది దాతలు ముందుకు వచ్చి భోజనశాల నిర్మాణానికి సహకరించడం సంతోషంగా ఉందన్నారు.

# లక్ష్యసాధనకు సులువైన మార్గాలు ఎంచుకోవాలి

నడిగూడెం, ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)



విద్యార్థులు ప్రణాళికాబద్దంగా చదువుకోవాలని, ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు సులువైన మార్గాలను ఎంచుకోవాలని విజయీభవ ట్రస్టు వ్యవ స్థాపకులు, సైకాలజిస్టు చారుగండ్ల రాజశేఖర్ అన్నారు. స్థానిక కెజిబివి పాఠశాలలో ఆదివారం విజయీభవ ట్రస్టు ఆధ్వర్యంలో పరీక్షలను ప్రేమించు ఉన్నతంగా జీవించు అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాఫింగ్ థెరపీ, యోగా, ఆరోగ్య సూత్రాలు, నిద్ర ఆవశ్యకత, ఏకాగ్రత, మేధా సంపత్తిని పెంచుకునే మార్గాలు తెలియజేశారు. జీవితంలో విద్యాభ్యాసం, పరీక్షలు సహజమని, పరీక్షలను ఆనందంగా రాయాలన్నారు. ప్రతి విద్యార్థి 10 జిపిఎ సాధించేందుకు కృషి చేయాలన్నారు. సానుకూల దృక్పథం, పట్టుదలతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ అప్పారావు, ఎస్ఓ వెంకట రమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపిల కార్యవర్గం ఎన్నిక

నడిగూడెం, ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)

మండల కేంద్రమైన నడిగూడెంలో ఆదివారం ఆర్ఎంపి వైద్యులు సమావేశమై మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు భుజంగరావు, ప్రధాన కార్యదర్శి వెంకన్నగౌడ్ సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఆర్ఎంపిల అధ్యక్షుడిగా తాళ్ల పెల్లి భాస్కర్‌గౌడ్, గౌరవాధ్యక్షుడు వి. లక్ష్మీనారాయణగౌడ్, ఉపాధ్యక్షుడు కె. రమేష్, ప్రధాన కార్యదర్శి ఉపేందర్, కోశాధికారి నవీన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి నగేష్, సభ్యులను ఎన్నుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రభుత్వం ఆర్ఎంపిలను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటప్పయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్రకు తరలిన కార్మికులు

కోదాడ రూరల్, ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త)



గ్రామపంచాయితీ కార్మికుల సమస్యల పరిష్కారంలో భాగంగా జనగామ జిల్లా పాలకుర్తిలో ఆదివారం చేపట్టిన పాదయాత్రకు మండలం నుండి గ్రామపంచాయితీ కార్మికులు తరలివెళ్లారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు సోమపంగు రాధాకృష్ణ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా స్థానికంగా ర్యాలీ నిర్వహించి పాదయాత్రలో పాల్గొన్నారు. ప్రభుత్వం స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని వెంకన్న డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు మండల అధ్యక్షుడు ముత్తయ్య, కరీం,సురేందర్, జిల్లా రామకృష్ణ, లింగయ్య, నాగేశ్వరరావు, ఉపేందర్, ప్రసాద్, వెంకటేశ్వర్‌రెడ్డి, లలిత, రఘు,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**మేళ్ళచెరువు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో ఆదివారం శ్రీవెంకటేశ్వర కస్తూరి కళ్యాణమండపంలో జరిగిన కాకునూరివారి వివాహ మహోత్సవ కార్య క్రమాలలో పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. నూతన వ ధూవరులు భరత్‌రెడ్డి నందినిలను ఆశీర్వదించి దీవించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. వేలాదిమంది వధూవరు ల బంధుమిత్రులతో ఉత్తమ్ చాలా కలివిడిగా ఉన్నారు. అనేక మందితో పలకరించి మాట్లాడారు. తదుపరి పలుశుభ కార ్యక్రమాలలో ఉత్తమ్ పాల్గొనగా మరికొన్ని శుభ కార ్య క్రమాలలో నలమాద పద్మావతి ఉత్తమ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో కాకునూరు ప్రభాకర్‌రెడ్డి, భాస ్కర్‌రెడ్డి, శెట్టి రామచంద్రరావుతోపాటు అనేక మంది ముఖ్యులు పా ల్గొన్నారు.



# విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకే మోడల్ టెస్ట్‌లు

**దామరచర్ల ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

విద్యార్థుల యొక్క ప్రతిభ పాటవాలను వెలికి తీసేందుకు మోడల్ టెస్ట్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని డివైఎఫ్ఐ మండల కార ్యదర్శి మాలోతు వినోద్‌నాయక్ అన్నారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన 10వ తరగతి టాలెంట్ టెస్ట్ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఫైనల్ పరీక్షలకు ముందు ఇలాంటిటెస్ట్ లు నిర్వహించడం వలన తెలివిగల విద్యార్థులు మరింతగా సబ్జక్ట్ మీద దృష్టి సారిస్తారని, చదువులో వెనుకబడిన విద్యార్థులు మంచి మార్కులు సాధించేందుకు కష్టపడి చదువుతారని అన్నారు. మాజీ రాష్ట్ర కమిటి సభ్యులు ధీరావత్ శ్రీనునాయక్ మాట్లాడుతూ విదా ్యర్థులు ఇష్టపడి చదివితే లక్షా ్యన్ని చేరుకోవచ్చని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విదా ్యర్థులు సృజనాత్మక విద ్యపట్ల దృష్టి సారించాలనా ్నరు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి




వీరన్ననాయక్, శివ, తరుణ్, విజయ్, అనిల్, అజయ్, వేణు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మలిదశ తెలంగాణ ఉద్యమకారులకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలి

**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

ప్రత్యేక తెలంగాణ సాధన కోసం మలిదశ ఉద్యమంలో ఉద్యమాలు చేసిన ఉద్యమకారులకు నెలకు రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని బిసి హక్కులసాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ధూళిపాళ ధనుంజయనాయుడు కోరారు. ఆయనఆదివారం నేరేడుచర్లలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో రాజకీయ ఐక్య కార్యాచరణగా ఏర్పడి పలు రం గాలలోని ఉద్యమకారులు సకల జనుల సమ్మె చేసి ధూం.ధాం.. కార్యక్రమాలతో ఉద్యమాన్ని ఉరకలెత్తించిన అనేక మంది ఉద్యమకారులు నేడు వయోభారంతో, అనారోగ్య సమస్యలతో, ఆర్థిక ఇబ ్బందులతో సతమతమవుతున్నారని వారందరినీ రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. రాష్ట్ర మంత్రి కెటిఆర్ ఇటీవల అసెంబ్లీ సమావేశాలలో తెలంగాణలో ఉన్న 4 కోట్ల మంది మా కుటుంబ సభ్యులేఅని వారిలో ఉద్యమంలో అసువులుబాసిన వారి కుటుం బాలు ఉన్నాయని, ఉద్యమకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, సంక్షేమ పథకాలలో 20శాతం ఉద్యమకారులకు కేటాయించి నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.



ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రావుల సత్యం, రైతుసంఘం జిల్లా కమిటి స భ్యులు కత్తి శ్రీనివాసరెడ్డి, అంబటి అంజి తదితరులు పాల్గొన్నారు.

# పొట్టు వాహనాలతో ప్రయాణీకుల ఇక్కట్లు

**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



పొట్టుతో రహదారిపై వెళుతున్న భారీ వాహనాలతో ప్రయాణీకులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. లారీలలో, ట్రాక్టర్లలో వాటి సామర్థ్యానికి మించి వెడల్పుగా పొట్టును నింపుకొని రహదారి మొత్తం ఆక్రమించుకొని వెళుతున్న వాహనాలతో ప్రజలు, వాహనచోదకులు, ప్రయాణీకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ వాహనాల వలన ఎదురెదురుగా వస్తున్న వాహనాలు కనిపించకపోవడం, వెనుక నుండి వస్తున్న వాహనచోదకుల కండ్లలో పొట్టు పడి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని ప్రయాణీకులు ఆందోళన చెందుతున్నారు. అంతేగాకుండా ఈ వాహనాల వలన తరచు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని సామర్థ్యానికి మిం చి పొట్టు తీసుకువెళుతున్న వాహనాలపై చర్యలు తీసుకొని ప్రయాణీకులను ప్రమాదాల నుండి కాపాడాలని కోరు తున్నారు.

# మహోన్నత వ్యక్తి సాయినాథ్

**నల్లగొండ అర్బన్,12ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు కి.శే.లు తవిడబోయిన సాయినాథ్ గంగపుత్రుల కోసం అహర్నిషలు పాటుపడ్డారని రాష్ట్ర అధ్యక్షులు ఎఎల్.మల్లయ్య అన్నారు. సాయినాథ్ వర్థంతి సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ గంగపుత్రుల జాతికోసం సాయినాథ్ అహర్నిషలు పాటు పడ్డారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఫిషర్‌మెన్ రాష్ట్ర అధ్యక్షులు మెట్టు సాయికుమార్, మంగళిపల్లి శంకర్, చెరక సంగీత, సదా, రాచకట్ల స్వర్ణలత, నల్లగొండ డివిజన్ అధ్యక్షులు గడిగ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు సింగారపు విజయ్, మిర్యాలగూడ డివిజన్ మంగళిపల్లి వెంకటయ్య, దేవరకొండ డివిజన్ అంబటి సంతోష్, నకిరేకల్ డివిజన్ వడ్డబోయిన జానకిరాములు, గంగపుత్ర ఉద్యోగ సంఘం నాయకులు కొప్పు రాంబాబు, తవిడబోయిన సైదులు, గంగపుత్ర కందబోయిన వీరాజు, గంగుల నాగరాజు, గంగపుత్రులు, అభిమానులు, కుటుంబసభ్యులుపాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

# పాల ఉత్పత్తితో పేదరికం దూరం

**నేరేడుచర్లరూరల్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

వ్యవసాయక దేశమైన భారతదేశంలో పాల ఉత్పత్తిని పెంచినట్లయితే గ్రామీణ ప్రాంతాలలో పేదరికం తొలగిపోతుందని వైద్యాధికారులు, వ్యవసాయరంగ నిపుణులు పేరొ ్కంటున్నారు. యాదవులకు గొర్రెలు, మత ్స్యకారులకు చేపపిల్లలు అందిస్తున్నట్లుగానే వ్యవసాయ కార్మికులకు, ఇతర కుటుంబాల వారికి పాడిగేదెలను అందించినట ్లయితే గ్రా మీణ ప్రాంతాలలో పేదరికం తొలగిపోతుంది. గతంలోని ప్రభుత్వాలు వ్యవసాయ కూలీలకు, రైతులకు పాడిగేదెలు అందించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం, సిఎం కెసిఆర్ ప్రజలకు రైతులకు, రైతుకూలీలకు పాడి గేదెలను సబ్సిడిపై లోన్ అందించి ఆదుకోవాలని రైతు కూలీలు కోరుతున్నారు.

# శివాలయాభివృద్ధికి కృషి చేసా: కోటిరెడ్డి

**త్రిపురారం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

మండలంలోని బెజ్జికల్ గ్రామంలో వేంవేసి ఉన్న శివపార ్వతుల దేవాలయాభివృద్ధికి కృషి చేసా ్తనని సర ్పంచ్ గజ్జెల కోటిరెడ్డి అన్నారు. దాతలు గజ్జెల కోటిరెడ్డి-పద్మ, నాగిరెడ్డి-సూ ్యరి ్తదంపతుల సొంత ఖరు ్చలతో శివాలయం గర్భగుడి చుట్టు భక్తులు ప్రదక్షణలు చేసి మొకు ్కలు చెల్లించుకునేందుకు అనువుగా రూ.50వేలతో సిసి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈనెల 18న గ్రామంలోని శివాలంలో నిర ్వహించే మహాశివరాత్రి పర ్వదిన వేడుకలకు దేవాలయాన్ని సుందర ంగా ముసా ్తబు చేయనున్నట్లు తెలిపారు.

# క్రికెట్‌టీం జట్టుకు డ్రెస్‌కోడ్ బహుకరణ

**చింతపల్లి,12ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



శివరాత్రి సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంలో ఎంసిసి క్రికెట్ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్రెండ్లీ ముక్కోణపు టోర్నమెంటు టీం జట్టుకు చింతపల్లి ఉప సర్పంచ్ సలీం పాష ఆదివారం 16మంది సభ్యులకు డ్రెస్ కోడ్ స్పాన్సర్ చేశారు. ఈ సందర్భంగా ఆయన డ్రెస్‌కోడ్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆటలు ఆహ్లాదాన్ని, శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈ టోర్నమెంటులో విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

# వధూవరులను ఆశీర్వదించిన ఎంపిపి

**కొండమల్లేపల్లి,12ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



మండల పరిధిలోగల గుమ్మడవెల్లి గ్రామ పంచాయితీ పరిధిలో గుమ్మడవెల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బచ్చనబోయిన యాదయ్య,నాగమ్మల కూతురు దీప,శ్రీను యాదవ్‌ల వివాహవేడుకలకు కొండమల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ మంగ్యానాయక్, సైదులు, యువజన కాంగ్రెస్ నాయకులు మహేందర్, కార్తీక్, రామవత్ సేవనాయక్, నాంగేంద్ర,ఎన్ఎస్‌యుఐ స్టేట్ కోఆర్డినేటర్ ఎండి.ఖదీర్,తదిరులు పాల్గొన్నారు.

# సూర్యక్షేత్రంలో మహాసౌర యాగం

**అర్వపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:**



తిమ్మాపురం గ్రామంలో అఖండ జ్యోతి శ్రీ సూర ్యనారాయణ దేవాల యంలో తెల్ల వారుజామున అభిషేకం అర్చన అలంకరణ నిర్వ హించారు. అనంతరం మహాసౌర యాగం ఘనంగా నిర్వహించారు. ద్వాదశ ఆదిత్య క్షేత్రం రోజు ఆదివారం కావడంతో దేవాలయానికి భక్తులు పోటెత్తారు. క్షేత్ర వ్యవస్థాపకులు కాకులారపు జనార్దన్, భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థుల టాలెంట్‌ను వెలికితీయడానికే ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12:**

విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికే ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ అని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర శంకర్‌నాయక్ అన్నారు. ఆదివారం హాలియా జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ నియోజకవర్గ కార్యదర్శి కోరే రమేష్ అధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్‌ని నిర్వహించి ప్రశ్నా పత్రాన్ని విడుదల చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈపోటీ ప్రపంచంలో విద్యార్థులు గెలవాలంటే కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యం వైపు ముందుకెళ్లాలని విద్యార్థులకు ఈటాలెంట్ టెస్ట్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా ప్లాన్ ప్రకారం చదివి మంచి మార్కులు




సాధించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు షరీఫ్, అలేటి చందు, కళ్యాణ్, సాయి, వంశు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సృజనాత్మకను వెలికి తీసేందుకు ప్రతిభ పరీక్షలు

**మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి మోడల్ టెస్ట్ పరీక్షలు ఎంతో ఉపయోగపడుతాయని టూటౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం స్థానిక బకాల్‌వాడ సూ్కల్‌లో పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ అధ్వర్యంలో జిల్లాస్థాయి టాలెంట్ మోడల్ టెస్ట్ ప్రశ్నాపత్రాలను మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దీరావత్ రవినాయక్, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణితో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో నిలవాలంటే కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాన్ని అధిగమించాలన్నారు. పేద మధ్య తరగతి విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ప్రభుత్వం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సుమారు 700మంది విద్యార్థులు ఈ పరీక్షల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సోషల్‌మీడియా రాష్ట్ర కన్వీనర్ చారి, సిఐటియు



జిల్లా నాయకులు గౌతమ్‌రెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, అమరయ్య, కుర్రా సైదానాయక్, జగన్, వదూద్, ఆకాష్, మనోహర్, మోహన్ లు పాల్గొన్నారు.

## పలు వివాహవేడుకలకు హాజరైన టిపిసిసి మెంబర్ బిల్యానాయక్

**చింతపల్లి,12ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

చింతపల్లి మండల పరిధిలో పలు వివాహ వేడుకలకు ఆదివారం దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పిసిసి మెంబర్ కేతావత్ బిల్యానాయక్ హాజరయ్యారు. స్థానిక వెంకటేశ్వర నగర్‌లోగల బిజె గార్డెన్‌లో చెవిటి లక్ష్మమ్మ ,జంగయ్యల కుమారుడు మహేష్,నిర్మల వివాహవేడుకలకు ,అదేవిధంగా ఎస్‌వి గార్డెన్‌లోని గొడకొండ్ల గ్రామానికి చెందిన ఆర్కపల్లి జంగమ్మ,జంగయ్య కుమారుడు శేఖర్,పల్లవిల వివాహవేడుకలకు టిపిసిసి మెంబర్ కేతావత్ బిల్యానాయక్ హాజయ్యి వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వింజమూరు గ్రామానికి చెందిన మిడిదొడ్డి అంజమ్మ ,జంగయ్య కుమారుడు శ్రీశైలం, అనూషల వివాహ వేడుకలకు బిల్యానాయక్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ వివాహ వేడుకలలో గుండ్లపల్లి



నర్సింహారెడ్డి, తక్కళ్లపల్లి సర్పంచ్ రవీందర్‌గౌడ్, దావా శ్రీనివాస్, కురంపల్లి సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్, ఎర్ర వెంకటయ్య, మొగుతాల మహేష్, శ్రీకాంత్, పాండు, కిరణ్‌నాయక్, మోహన్, జైపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర మంత్రిని కలిసిన పాశం రాంరెడ్డి


**తిప్పర్తి,12ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖల స్టేట్‌మినిస్టర్ రాందాస్ అథవాలేని ఢిల్లిలోని ఆయన నివాసం న్యాయవాది పాశం రాంరెడ్డి ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం పతనమవుతున్న ప్రజాస్వామ్య రాజ్యాంగ విలువల పరిరక్షణకు విద్యావంతులు, మేధావులు కృషి చేయాలని విన్నవించారు. గాంధీ సిద్ధాంతాలను అనుసరించి కేంద్రప్రభుత్వం స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టే విదంగా , అంబేద్కర్ బోధించిన విలువలు ప్రజలకు అందించడానికి,రాజ్యాంగ ప్రాముఖ్యత తెలుసుకునేలా రాజ్యాంగ ప్రతులను పంచాలని కోరారు. అదేవిదంగా జాతీయ జెండా ప్రాముఖ్యత తెలియజేసిన విదంగా అంబేద్కర్ జయంతి 14ఎప్రిల్‌రోజు ఇంటింటికి రాజ్యాంగం కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టే విదంగా కృషి చేయాలని కేంద్ర మంత్రిని పాశం రాంరెడ్డి కోరారు.

## నూతన దంపతులను ఆశ్వీరదించిన మన్నెం రజింత్‌యాదవ్

**పెద్దవూర, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:**



పెద్దవూర మండలం చలకుర్తి గ్రామం బిఆర్ఎస్వీ పెద్దవూర మండల నాయకులు పాతనబోయిన మహేష్ -ఈశ్వరీ వివాహానికి హాజరై నూతన దంపతులను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రజింత్‌యాదవ్ ఆశీర్వదించారు. వారితో పాటు పెద్దవూర ఎంపిపి గౌరవ సలహాదారుడు చెన్ను సుందర్‌రెడ్డి, పెద్దవూర సర్పంచ్ నడ్డి లింగయ్యయాదవ్, బిఆర్ఎస్ పార్టీ అనుముల మండల ఉపాధ్యక్షుడు దుండిగల శ్రీను, బిఆర్ఎస్వీ నాగార్జునసాగర్ నియోజకవర్గ కార్యదర్శి కుంటిగొర్ల రాజశేఖర్, బిఆర్ఎస్వీ పెద్దవూర మండల నాయకులు జిల్లా పవన్, బూరుగు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12:**



హాలియా మున్సిపాలిటీ 8, 9 వార్డులకు చెందిన తక్కెళ్లపల్లి కాశమ్మ, కొల్లి సూరయ్య, కొమ్మురాజుల లక్ష్మమ్మలు ఇటీవల అనారోగ్యంత మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈసందర్భంగా మృతుల చిత్రపటాలకు నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అయన వెంట మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, పిల్లి అంజనేయులు, కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, తక్కెళ్లపల్లి సైదులు, యడవల్లి సోమశేఖర్, నకిరేకంటి సైదులుమాదిగ, బూర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను అశీర్వదించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12:**



హాలియా మున్సిపాలిటీ శ్రీలక్ష్మీనర్సింహా గార్డెన్స్‌లో నిర్వహించిన పెద్దవూర మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిరెడ్డి బాల్‌రెడ్డిగీత కుమార్తె భవ్యశ్రీఅనిల్‌రెడ్డి వివాహ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి ఆదివారం పాల్గొన్నారు. ఈసందర్భంగా నూతన వధూవరులను అయన అశీర్వదించారు. అయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, వాసుదేవుల రవీందర్‌రెడ్డి, శిశుపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ వర్ర వెంకటొరెడ్డి, పగడాల నాగరాజుయాదవ్, నకిరేకంటి సైదులుమాదిగ, గుర్రం అమరేందర్‌రెడ్డి, హనుమంతరెడ్డి, సుధాకర్‌రెడ్డి, సాజిద్, బూరుగు సైదులు, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



మిర్యాలగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రభుత్వ హైసూ్కల్‌లో 2002-03లో విద్యనభ్యసించిన ఎస్ఎస్‌సి విద్యార్థులు పూర్వ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం తమ గురువులు ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, రంగారెడ్డి, ఉపాధ్యాయులు మధు, అంజనేయులు, అచ్చయ్య,సరోజినిలను ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు వారు చదువుకునే రోజుల్లోని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు శంకర్, శ్రీను, శ్రావణ్, సైదా, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బండ ప్రకాష్‌కి శుభాకాంక్షలు తెలియజేసిన రాజ్యసభ ఎంపీ బడుగుల

సూర్యాపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:



డాక్టర్ బండ ప్రకాష్ ఆదివారం శాసన మండలి డిప్యూటి చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ శాసన మండలి నందు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వారికి శాసన మండలి ఆవరణలో మంత్రులు శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్ లతో కలిసి రాజ్యసభ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహాపాదయాత్ర ప్రారంభించిన పటేల్ రమేష్‌రెడ్డి

సూర్యాపేట, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:



మహాపాదయాత్ర కార్యక్రమాన్ని ఆదివారం పటేల్ రమేష్‌రెడ్డి ప్రారంభించారు. వారు పాదయాత్ర కార్యక్రమాన్ని ఉదయం పిల్లల మర్రి నుండి ప్రారంభించి పిన్నాయిపాలెం వరకు చేరుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు డబ్బులు కోలాటాలతో బ్రహ్మాండమైన స్వాగతం పలికారు. అనంతరం పటేల్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ 1200 మంది విద్యార్థులు, నిరుద్యోగుల ఆత్మ బలిదానాలకు చలించిన సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రన్ని ఏర్పాటు చేశారు. నీళ్ల నిధులు నియామకాల కోసం పోరాడి సాధించుకున్న తెలంగాణలో సామాన్యుడు బాగుపడింది ఏమీ లెదన్నారు. బంగారు తెలంగాణ నినాదంతో అక్కడి కల్వకుంట్ల కుటుంబము, ఇక్కడ జగదీశ్వర్‌రెడ్డి కుటుంబాలు మాత్రమే బాగుపడ్డాయి అన్నారు. నియోజకవర్గంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించుకుండా నిద్రపోతున్న ప్రభుత్వం, జగదీశ్వర్‌రెడ్డిని నిలదీయడానికి ఈ పాదయాత్ర చేస్తున్నాం అన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

### జెడ్‌పిటీసీ దావుల వీరప్రసాద్

అర్వపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:



అన్ని దానాల కాన్న అన్నదానం ఎంతో గొప్పదని జెడ్‌పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ అన్నారు. అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహాస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ చిల్లం చర్ల విద్యాసాగర్, సర్పంచ్ బైరబోయిన సునీత రామలింగయ్య, ఎంపీటీసీ కనుక పద్మశ్రీనివాస్, దేవాలయ జూనియర్ అసిస్టెంట్ పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ పులిచెర్ల ప్రభాకర్, కడారి నరేష్, అన్నదాన దాతలు ఎస్‌కె లతీప్, లుబీన బేగం, సాయిని యాగనందం, జ్యోతి, మారగోని బిక్షం, అనిత, తోటకూరి శ్రవణ్, ప్రపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనత్మకత వెలికితీయాలి: చైర్మన్

ఆలేరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:



విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీయాలని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. ఆదివారం స్థానిక పట్టణ కేంద్రంలో విఆర్ కాలేజ్‌లో ఎస్‌ఎఫ్ఐ ఆద్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌కు ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ పట్టుదల అంకిత భావంతో విద్యపై శ్రద్ధ పెట్టి చదివితే భవిష్యత్తు జీవితంలో ఎన్నో ఉన్నతమైనటువంటి స్థానాన్ని పొందుతారని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ యుటిఎఫ్ సీనియర్ నాయకులు బొమ్మకంటి బాలరాజు, ఎస్‌ఎఫ్ఐ మండల అద్యక్షులు ఉపాధ్యాక్షులు కందుల నాగరాజు, కంతి విక్రమ్, నాయకులు అదె సూర్జిత్, వడ్డెమాను విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

ఆలేరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:



ఆలేరు మండల కేంద్రంలో టంగుటూరు గ్రామంలో వైఆర్‌ఎం జడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో 2022/03 బ్యాచ్ పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సంరదృంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ అప్పటి ఉపాధ్యాయులు విజయ, సంధ్య, నిర్మల, ఎస్తేర్ రాణి, సత్య ఋషి, వెంకటేష్, గురువులను ఘనంగా శాలువాలతో సన్మానించి సత్కరించారు. అప్పటి మధుర జ్ఞాపకాలను స్మరించుకున్నారు. ముందుగా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులంతా 20 ఏళ్ల తర్వాత పాల్గొనడం జరిగిందని చెప్పారు.

## ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ముదిగొండ ఎల్లేష్‌మాదిగ

దేవరకొండ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:



ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా దేవరకొండ నియోజకవర్గం చెందిన ముదిగొండ ఎల్లేష్‌మాదిగ నియామకమయ్యారు. ఇప్పటికే ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అద్యక్షులుగా కొనసాగుతున్న ఎల్లేష్ మాదిగను మరోమారు ఆదివారం హైదరాబాదులోని ఎమ్మార్పీఎస్ టీఎస్ కార్యాలయంలో ముదిగొండ ఎల్లేష్ మాదిగను రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అద్యక్షులు వంగపల్లి శ్రీనివాస్‌మాదిగ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపన్న, రాష్ట్ర అద్యక్షులు వంగపల్లి శ్రీనివాస్‌తో పాటు ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మున్ముందు ఎమ్మార్పీఎస్ టీఎస్ బలోపేతానికి మాదిగల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## 24 గంటల కరెంట్ ఇవ్వాలని ధర్నా

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:



రైతులకు 24 గంటల కరెంట్ అందజేయాలని వైయస్సార్టిపీ మండల అద్యక్షులు తాడోజు జనార్దనాచారి అన్నారు. ఆదివారం పార్టీ వ్యవస్థాపక అద్యక్షురాల వైయస్ షర్మిల ఆదేశాల మేరకు, ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిట్ట రాంరెడ్డి సూచనల మేరకు మండల కేంద్రంలోని సబ్ స్టేషన్‌లో రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధనాచారి మాట్లాడుతూ కరెంట్ మంత్రి జగదీష్‌రెడ్డి నియోజకవర్గంలో రైతులకు 24 గంటల కరెంట్ కరువైందని అన్నారు. విద్యుత్ కోతలతో రైతుల పంట పోలలకు నీటి సరఫరాలో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రెప్పపాటు కూడా విద్యుత్ కోతలు ఉండవని చెప్పే రాష్ట్ర ప్రభుత్వ నాయకులు కోతలు విధించడం ఏంటని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామశాఖ అద్యక్షులు బచ్చలకూరి రవికుమార్, నాయకులు మామిడి పరుశరాంగౌడ్, మేకల సైదులు, సురేష్, నాగయ్య, హుస్సేన్, రాములు తదితరులు పాల్గొన్నారు

## గ్రామాభివృద్ధికి కృషి చేస్తా - ఎంపిపి



నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

మాండ్ర గ్రామాన్ని అన్ని రంగాలలో అభివద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తర్చిదిద్దుతానని నార్కట్‌పల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం గ్రామంలో సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామంలో ఇప్పటివరకు అన్ని వార్డులలో సిసి రోడ్లు పూర్తయ్యాయనిమిగిలినవి కూడా త్వరలో పూర్తి చేస్తామని, అదే విధంగా అన్ని వార్డులను, కాలనీలను కలిపి డ్రైనేజిని కూడా నిర్మిస్తామని ఆయన హామీ ఇచ్చారు. గ్రామ సర్పంచ్ దొండ సౌమ్య రమేశ్ గ్రామాభివృద్ధికి హామీ ఇచ్చిన ఎంపిపికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చేతరాజు రమేశ్, మాజి ఉపసర్పంచ్ తరాల శ్రీశైలం, వార్డు సభ్యులు గురజారాములు, గుండె రవి, మల్లెబోయిన అనిత రామలింగం, ప్రజ్ఞాపురం లింగస్వామి, కో ఆప్షన్ సభ్యులు వడ్డేపల్లి లింగయ్య, పంగ రాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు అల్దాస్ మహేశ్, గ్రామ పెద్దలు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## అనాధాశ్రమంలో అన్నదానము

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డెగోని నర్సింహ్మా నాగమణి దంపతుల కుమారుడు శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని 'అక్షర కిరణం' మానసిక వికలాంగుల అనాధాశ్రమంలోని పిల్లలకు అన్నదానం చేసి పిల్లలకు పెన్నులు పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో మండల యువజన నాయకులు పుల్లెంల వెంకట్ ఆధ్వర్యంలో యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శశిమరణం తీరని లోటు

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*



మృదుస్వభావి స్నేహశీలి అయిన యువకిశోరం బైరోజు శశికుమార్ అకాల మరణం తీరని లోటని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం వ్యవస్థాక సభ్యులు, అభివృద్ధి కమిటి సభ్యులు, విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ నల్లగొండ సభ్యులు పేర్కొన్నారు.ఇటీవలి అకాల మరణం చెందిన శశికుమార్ మతి పట్ల సంతాపం తెలుపుతూ వారు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు.శశికుమార చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెందోట సోము, బైరోజు నర్సింహ్మా, భద్రచారి, బైరోజు సాయికుమార్, దేవాలయ వైస్ చైర్మన్ గుంటోజు రమేశ్, ప్ర.కార్యదర్శి చొల్లేటి శ్రీనివాసాచారి, గడగోజు సత్యనారాయణ చారి, సతీష్, అరుణ్ కుమార్‌లు పాల్గొని నివాళులు అర్పించారు.

# యునియన్ సభ్యునికి ఆర్థిక భరోసా

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*



నార్కట్పల్లి మండల ప్రైవేటు ఎలక్ట్రికల్ యునియన్ సభ్యుడు ప్రమాదవశాత్తు గాయాలపాలవగా యునియన్ సభ్యులు ఆయనకు అండగా నిలిచి ఆర్థిక హార్థిక సహాయసహకారాలను అందజేశారు.ఇటీవలి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎలక్ట్రిషియన్ దార వెంకన్న కు గాయాలై చేయి ప్రాక్చర్ అవ్వగా సదరు వెంకన్న ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న యునియన్ సభ్యులు కలిసి ఆర్థిక సహకారాన్ని అందజేశారు.ఏ అవసరమైనా తామంతా అండగా ఉంటామని భరోసాను ఇచ్చారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మద్రి యాదగిరి, అజయ్ కుమార్, అంజన్ కుమార్, పర్ని శ్రీనివాస్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు బోడ వెంకన్న, వీర కుమార్, గట్టుపల్లి సంజవ రెడ్డి, వీరబాబు, శివశంకర్, అశోక్, కొండ్ర రవి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సృజనాత్మకతను పెంపొందించడమే లక్ష్యం

*బీబీనగర్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*



బీబీనగర్ మండల కేంద్రంలో ని కిడ్స్ కింగ్డమ్ హై స్కూల్ ఆవరణలో పదవ తరగతి విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న టాలెంట్ టెస్టులో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని అన్ని పాఠశాలలను కలిపి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంఘం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందెల రాజేష్ పాల్గొని ప్రశ్నా పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాయనం పోరాటం అనే నినాదాన్ని ముందుకు తీసుకుపోతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత శక్తిని పెంపొందించేందుకు దోహదపడుతుందన్నారు. విద్యార్థులు చదువుల్లో సైతం ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు లోకదాసు పవన్, నాయకులు భగత్ శివ, నర్సింహా, అధ్యాపకులు శేఖర్, ఇదిరోజ్, దినేష్ తదితరులున్నారు.

# ఘనంగా కంచల మైసమ్మదేవి వార్షిక బ్రహ్మోత్సవాలు

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రముఖులు

*బీబీనగర్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం మీదితండా గ్రామ పరిధిలో గల కంచల మైసమ్మ దేవాలయంలో నవమ వార్షికోత్సవాలను దేవాలయ కమిటీ, ధర్మకర్తలు మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, మెట్టు మోహన్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మీది తండా, నెమరగొముల గ్రామాల ప్రజలు భక్తులు బోనాలు సమర్పించారు. స్వయంభు దేవాలయంలో కంచల మైసమ్మ తల్లికి ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి, డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డిలు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ దీరావత్ హరిచందర్, సర్పంచు జయమ్మ వెంకటేశం, ఎంపిటిసి బీమ్లా నాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ కంసాని



నాగరాజు, నాయకులు కరిమిండ్ల కృష్ణారెడ్డి, ఆముదాల పాండు, సురకంటి జంగారెడ్డి, సోమారం శంకర్, ఆముదాల రాజేందర్‌గౌడ్, కడెం సాయిలు, సామల ప్రవీణ్‌రెడ్డి, దండెం ప్రభాకర్ తదితరులున్నారు.

# కరపత్రాల ఆవిష్కరణ

*చౌటుప్పల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా కరపత్రలను ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో బిజెవైఎం రాష్ట్ర స్పోర్ట్స్ కన్వీనర్ ఆలె చిరంజీవి, బీమగోని శ్రీరాములు, శ్రీశైలం, చెరుకు శివ, మలిగె సాయి, మలిగె ప్రేమ్, సురేందర్, నర్సి, సురేష్, యశ్వంత్ తదితరులున్నారు.

# కోర్టు ఆర్డర్‌ను అధిగమించిన అక్రమ నిర్మాణం చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

*మోత్కూరు, ప్రభాతవార్త :*

మోత్కూరులోని కూరగాయల మార్కెట్ స్థలంలో అక్రమ నిర్మాణం చేపట్టిన విషయంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో హై కోర్టులో పిల్ డబ్ల్యూపీ పిల్ 107/2019 కేసు ఆర్డర్‌ను అక్రమ నిర్మాణం తక్షణమే నిలిపివేయాలని 22 జూలై 2022న ఆర్డర్ ఇచ్చారు. అయినప్పటికి అక్రమ నిర్మాణం చేపట్టి కోర్టు ఆర్డర్‌ను పట్టించుకోని వారిపై తగిన చట్టరీత్య చర్యలు తీసుకోని, అక్రమ నిర్మాణాన్ని తక్షణమే తొలగించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు.



# చింతపల్లి పోలీస్‌స్టేషన్ భవనం పనులుపూర్తి చేయాలి

## ...అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*చింతపల్లి,12ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

నల్లగొండ జిల్లా చింతపల్లి పోలీస్ స్టేషన్ సర్కిల్ మర్రిగూడ పోలీస్ స్టేషన్‌నుండి కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ సర్కిల్‌కు మార్చాలని,ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీం దకుమార్ అసెంబ్లీలో ప్రస్తావి



ంచారు.అదేవిదంగా చింతపల్లి పోలీస్‌స్టేషన్ భవనం పెండింగ్ పనులు పూర్తి చేయాలని అసెంబ్లీలో ఆయన కోరారు.

# మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

*అడ్డగూడూరు, ప్రభాతవార్త :*

అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన దాసరి సతీష్ (30) తండి పేరు వెంకటయ్య అనే వ్యక్తి గడ్డి మందు తాగి ఆత్మహత్యకు చేసుకున్నాడు. వివరాలలోకి వెళితే అడ్డగూడూరు గ్రామం మరియు మండలానికి చెందిన



దాసరి సతీష్ పది సంవత్సరాల క్రితం దేవరప్పల గ్రామానికి చెందిన ఉమాతో విహాతో వివాహం అయ్యింది. వీరికి ఒక పాప, ఒక బాబు సంతానం ఉన్నారు. వీరి మధ్య గత మూడు సంవత్సరాలుగా గొడవలు జరుగుతున్నందున వలన దాసరి సతీష్ నుండి అతని భార్య దూరంగా వెళ్లి తల్లిదండ్రుల వద్దనే ఉండడం జరుగుతుంది. కుటుంబ కలహాలతో దాసరి సతీష్ మనస్తాపానికి గురై జీవతం మీద విరక్తి చెందిన ఆదివారం చౌళ్లరామారం గ్రామ శివారులో గడ్డి మందు తాగి అక్కడికక్కడే మృతిచెందాడు. ఇట్టి విషయంపై అతని తండ్రి దాసరి వెంకటయ్య ఫిర్యాదు మేరకు అడ్డగూడూరు ఎస్సై జీ.ఉదయ్‌కిరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

# ప్రజావ్యతిరేక విధానాలను ఎండకట్టాలి

## -బిజేపీ రాష్ట్ర నాయకులు హరిశంకర్‌గౌడ్

*గుండాల, ప్రభాతవార్త :*




రాష్ట్ర ప్రభుత్వం అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని పార్టీ కార్యకర్తలకు బిజేపీ రాష్ట్ర నాయకులు హరిశంకర్‌గౌడ్ పిలుపునిచ్చారు మండలంలోని నూనెగూడెం గ్రామంలో గల శక్తి కేంద్ర ఇంచార్జ్ బుషిగంపల పరుషరాములు అధ్యక్షతన జరిగిన ప్రజాగోష బిజేపీ భరోసా శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ డైరీ -2023ను ఆవిష్కరించారు. ఆలేరు నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ కన్వీనర్ శ్రీరిగే శ్రీనివాస్, మండల అధ్యక్షులు మరారి బీరప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు కొటారి రుద్రయ్య, మండల ఉపాధ్యక్షులు బుక్క చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి అరిగే లక్ష్మయ్య, గుండాల మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు చెడె నాగయ్య, ఆలేరు నియోజకవర్గ బిజేవైఎం కో.కన్వీనర్ పింగళి విజయ్‌రెడ్డి, గుండాల మండల సోషల్ మీడియా కన్వీనర్ బొరెడ్డి మధుకర్‌రెడ్డి, గుండాల మండల బిజేవైఎం అధ్యక్షులు మచ్చ విద్యాకర్‌రెడ్డి, నూనెగూడెం బూత్ అధ్యక్షులు కప్పర నాగిరెడ్డి, బండి ఎల్లయ్య, సుద్దాల బూత్ అధ్యక్షులు యమగాని బాలయ్యగౌడ్, తుర్కలశాపురం బూత్ అధ్యక్షులు కనుగల్ల యాదగిరి, మరిపడగ బూత్ అధ్యక్షులు జీ.యాకన్న,వస్తాకొండూరు బూత్ అధ్యక్షులు నునుబోతు రాజు, సీనియర్ నాయకులు ములిపెద్ది లక్ష్మారెడ్డి, పగడాల అంబాదాసు, అండెం రాంరెడ్డి, జిట్టా అనిల్, బి.రాజు, శక్తి కేంద్ర ఇంచార్జ్ తదితరులు పాల్గొన్నారు.

## జైశ్రీరాం ఫౌండేషన్ తరుపున ఆర్థిక సహాయం

*రాజాపేట, ప్రభాతవార్త :*

రాజాపేట గ్రామంలో ఆదివారం స్వర్గం రామచంద్రం మృతిచెందగా ఆయన కుటుంబానికి జైశ్రీరామ్ తరుపున రూ.5వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఉట్కూరు అశోక్, చెలమనపల్లి లక్ష్మణ్, పులంగారి శ్రీకాంత్, చింతం వేణు, సంగం వేణు, బిడిలా హరిబాబు, ఎం.డీ.ఐయిమత్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# అసెంబ్లీని ముట్టడించిన రైతు ఐక్యవేదిక నాయకుల అరెస్ట్

## -తోపులాట, తీవ్ర ఉద్రిక్తత

*మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :*

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిసేలోపు ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీని వెంటనే పునరుద్ధరణ చేస్తూ సిఎం కెసిఆర్ వెంటనే ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో ఆదివారం తెలంగాణ రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టిన నేపథ్యంలో పోలీసులకు, రైతు నాయకులకు మధ్య వాగ్వాదం, తోపులాట జరిగి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఆదివారం మధ్యాహ్నం సమయంలో నినాదాలు చేస్తూ అసెంబ్లీ వైపు వెళ్ళేందుకు ప్రయత్నించగా అసెంబ్లీ సమీపంలోని నాంపల్లి రైల్వే స్టేషన్ ప్రాంతంలో పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం తెలంగాణ రైతు ఐక్యవేదిక నాయకులను అరెస్ట్ చేసి బేగంబజార్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు షేర్ నర్సారెడ్డి, చెరుకు రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డిలు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో ఉన్న ఏకైక వ్యవసాయాధారిత పరిశ్రమ అయిన మూసివేసిన షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీని ముట్టడి కార్యక్రమాన్ని చేపడితే పోలీసులు అక్రమంగా అడ్డుకుని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఫ్యాక్టరీని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ నిరహార దీక్షలు, రాస్తారోకోలు, పాదయాత్ర, అసెంబ్లీ ముట్టడి వంటి ఎన్నో నిరసన కార్యక్రమాలను చేపట్టినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం విచారకరమన్నారు. చెరుకు రైతులు ప్రస్తుతం పంటను 150కి.మీటర్ల దూరంలో ఉన్న కామారెడ్డి తరలించడం ద్వారా రవాణా ఖర్చు భారంగా మారడంతో పాటు టన్నుకు రూ.800 ఖర్చుల భారం మీద పడడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. చెరుకు రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సిఎం కెసిఆర్ తక్షణమే స్పందించి మూసివేసిన ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని లేకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటి అధ్యక్షుడు గురిజల రాజరెడ్డి, రైతు ఐక్య వేదిక నాయకులు న్యావనంది లింబారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ

*మెట్‌పల్లి - ప్రభాతవార్త :*



పట్టణంలోని చేతన సంస్థ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలకు 52మందికి ఆదివారం కార్యాలయ ఆవరణలో సర్టిఫికేట్‌లను ఆదివారం అందజేశారు. కాగా జగిత్యాల జిల్లా, నిర్మల్ జిల్లాలకు చెందిన 52 మంది మహిళలు హాజర య్యారు. ఈ మేరకు సంస్థ రిజినల్ కో ఆర్డినేటర్ చిట్యాల నవకాంత్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. సంస్థ అధ్యక్షుడు కోట శివకుమార్ మాట్లాడుతూ ప్రతి మహిళ సాధికారత దిశగా అడుగులు వేస్తూ ముందుకు సాగాలని అలాగే ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సూపర్ వైజర్ ఎ.భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పత్తా లేని పట్టణ ప్రగతి, కంపు కొడుతున్న పట్టణం!

*మెట్‌పల్లి - ప్రభాతవార్త :*



మెట్‌పల్లి పట్టణంలోని వార్డుల్లో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పట్టణ ప్రగతి పత్తా లేకుండా పోయింది. కార్యక్రమాలు నిర్వహించిన సమయంలో మాత్రం అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆర్భాటంగా కార్యక్ర మాలు నిర్వహించి ఆ తర్వాత బాధ్యతలు విస్మరిస్తుండడంతో పట్టణంలోని వార్డులు కంపు కొడుతున్నాయి. పట్టణంలోని రోడ్లపై మురుగు నీరు ప్రవహించి కాలినడకన కూడా వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. పట్టణంలోని రోడ్లపై మురుగునీరు పారుతోంది. మురుగునీరు రోడ్డు మీద పారుతూ ఉండటంతో సంబంధితాధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.

**ఎవరూ పట్టించుకోవడం లేదు : దోమకొండ రమేష్**

పట్టణంలోని వెంకట్రావుపేట్‌కు వెళ్ళే దారిలో రోడ్డుపై మురుగు నీరు ప్రవహించి దుర్గంధం వెదజల్లుతూ ఉన్న అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరూ పట్టించుకోవడం లేదు. రోడ్డు అంతా మురికి నీరు ప్రవహించి రోడ్డు మురికిగా మారి దుర్వాసన వెదజల్లుతోంది. పట్టణ ప్రగతికి తూట్లు పొడుస్తున్నారు. పారిశుద్ధ్య నిర్వహణ పట్ల అధికారులు చర్యలు తీసుకోవాలి

## వైభవంగా 'మల్లన్న' బోనాల పండుగ

*మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :*



మండలంలోని ఆత్మకూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వైభవంగా 'మల్లన్న' బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, యాదవ, కుర్మ సంఘం సభ్యులు ఒగ్గు డోలు వాయిద్యాలు, శివ సత్తుల నృత్యాలు, డప్పు చప్పుళ్ళ మధ్య బోనాలతో గ్రామంలో ఊరేగింపుగా వెళ్ళి...మల్లికార్జున స్వామి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చౌట్‌పల్లి లావణ్య అంజయ్య, ఆలయ కమిటి అధ్యక్షుడు చౌట్‌పల్లి మల్లేష్‌యాదవ్, సభ్యులు చౌట్‌పల్లి గంగరాజం, బండి నర్సయ్య, లక్కం మహిపాల్, బండ శ్రీనివాస్, లక్కం రాజు, పాల్గొన్నారు.

## సామాజిక సేవకుడు రుద్ర రాంప్రసాద్‌కు ఘన సన్మానం

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*



మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవకుడు, జనహృదయ నేత, రక్త ప్రదాత రుద్ర రాంప్రసాద్‌కు గల్ఫ్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గల్ఫ్ నేతలు ఆదివారం ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా గల్ఫ్ నేతలు రాంప్రసాద్‌కు పుష్పగుచ్ఛం అందజేసి గ్రామాల్లోని పలు సమస్యలను వివరించారు. కాగా గ్రామాల్లోని పలు ఆలయాలకు తమ వంతు సహాయ సహకారం అందిస్తామని రాంప్రసాద్‌కు గల్ఫ్ నేతలు తెలిపారు. ఈమేరకు రుద్ర రాంప్రసాద్ మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల సమస్యలకు స్పందించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకులు కట్కూం రవి, వంశీ, వి.వి.రావుపేటగల్ఫ్ పెనుకుల అశోక్, నవీన్, మల్లేష్, గోవర్ధన్, యాదవ ప్రవీన్, నరేష్‌లు పాల్గొన్నారు.

## ఛలో వర్షకొండ పోస్టర్ ఆవిష్కరణ

*మల్లాపూర్ - ప్రభాతవార్త :*



ఈనెల 19న ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలో జరగనున్న ఛత్రపతి సాహు మహరాజ్ విగ్రహావిష్కరణకు సంబంధించిన ఛలో వర్షకొండ పోస్టర్‌ను మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు బోడ ప్రశాంత్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ మేరకు మల్లాపూర్ మండల బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు బోడ ప్రశాంత్ మాట్లాడుతూ బహుజనుల చక్రవర్తి, రిజర్వేషన్ల పితామాహుడు ఛత్రపతి సాహు మారాజు విగ్రహావిష్కరణకు అంబేద్కర్ పూలే వాదులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్‌పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గుజరి ప్రకాష్, మల్లాపూర్ సెక్టార్ కమిటి అధ్యక్షుడు సుద్దపల్లి రంజిత్, బొబ్బిలి గోపి, అంబేద్కర్ సంఘాల నాయకులు బండారి రమేష్, పెద్దిరెడ్డి లక్ష్మణ్, కోరుట్ల నరేష్‌లు పాల్గొన్నారు.

## వివాహానికి పుస్తెలు, మట్టెలు విరాళంగా అందజేసిన కొండస్వామి దేవస్థాన కమిటి

*మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :*

మండలంలోని కొండస్వామి దేవస్థాన కమిటి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పోడేటి రాజేష్-మహిమల వివాహానికి పుస్తెలు, మట్టెలను విరాళంగా కమిటి సభ్యులు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండస్వామి దేవస్థాన కమిటి సభ్యులు లక్క చిన్నయ్య, పల్లికొండ గంగనర్సయ్య, అన్నారపు మూతన, బెడుగం శేఖర్, విడిసి సభ్యులు గణేష్, అంజనేయులు, భోజన, మాజీ ఎంపిటిసి జగన్‌గౌడ్, గొర్రె పుష్ప, గంగారెడ్డిలు పాల్గొన్నారు.

## పేదింటి యువతి వివాహానికి ఆర్థిక సాయం అందించిన కేసీఆర్ సేవాదలం లక్ష్మణ్

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



జూలపల్లి మండలం కోనరావుపేట గ్రామంలోని మల్లారపు రాజయ్య-రాధ ఆర్థిక పరిస్థితిని గురించి స్థానిక నాయకులు వివరించి,వారి కూతురు వివాహానికి ఆర్థిక సహాయం అందించాలని కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షులు,జూలపల్లి మండల జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ ని కోరగా,వెంటనే స్పందించి,స్థానిక సర్పంచ్ కూసుకుంట్ల రవీందర్ రెడ్డి ద్వారా వారికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అడగగానే స్పందించి వారికి ఆర్థిక సహాయం అందించిన లక్ష్మణ్ కి పెళ్ళికూతురు,ఆమె కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవా దళం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు దండే వెంకటేశ్వర్లు,జిల్లా ప్రధాన కార్యదర్శి చాతళ్ళ కాంతయ్య,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయినాథ్,గ్రామ ఉపసర్పంచ్ కత్తెర్ల రాయమల్లు,సేవా దళం నాయకులు మల్లారపు మల్లేష్,శ్రీనివాస్,రామయ్య, మల్లయ్య,శంకరయ్య, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడిగా ముత్యం లచ్చయ్య

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామానికి చెందిన ముత్యం లచ్చయ్యను తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడిగా నియమించి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా లచ్చయ్య మాట్లాడుతూ తెలంగాణలో ముదిరాజులు ఐక్యంగా ఉండి జనాభా ప్రాతిపదికన రాజకీయ పార్టీలు సీట్లు కేటాయించేలా ఉద్యమం చేపట్టాలన్నారు. నాపై నమ్మకంతో తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షునిగా నియామకం చేసిన ముదిరాజ్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజులపై జరుగుతున్న అన్యాయాలపై గ్రామ గ్రామాన ముదిరాజులను ఐక్యం చేస్తూ తమ హక్కుల కోసం పోరాటం చేస్తామన్నారు.


# మిడ్‌మానేర్ లింక్ కెనాల్ తెగిపోయి రైతులకు ఇబ్బందులు

**ముదిమాణిక్యంలో నిర్మాణం పూర్తి కాకుండానే నీటి విడుదల**

**నిర్లక్ష్య ధోరణిలో కాంట్రాక్టర్, పట్టించుకునే వారు లేరంటూ అవేదన**

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలం మీదుగా ప్రవహించే మిడ్ మానేర్ కాలువ నిర్మాణ పనుల్లో అన్ని నిర్లక్ష్యపు పనులే అవడంతో రైతులు నిరంతరం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముదిమాణిక్యం గ్రామంలో మిడ్ మిడ్ మానేర్ లింక్ కెనాల్ నిర్మాణం పూర్తి కాకుండానే నీటిని విడుదల చేయడంతో సమీప పంట పొలాల్లో వరి నాటు మునిగిపోయిందని రైతులు వరుకోలు బాలరాజు, లోకిని బిక్షపతి, వరుకోలు బుచ్చిరాములు,



వరుకోలు అయిలయ్యలు ఆరోపిస్తున్నారు. నిబంధనల మేరకు లింక్ కెనాల్ నిర్మాణం జరగలేదని, కెనాల్‌కు రెండు వైపుల మట్టితో కట్ట పోయలేదని, లేవల్ సరిచేయకుండానే, ఎత్తులు, వంపుల వలన నీరు ముందుకు ప్రవహించకుండా రివర్స్ వెనక్కి రావడంతో తమ వరి నాటు పంట పోలాలు మునిగి పోవడంతో బాటు, పంటకు వేసిన మందులు నీటి పాలైనట్లు రైతులు అవేదన చెందుతున్నారు. ఇట్టి నష్టంపై, నీటి ప్రవాహాన్ని నిలుపుదల చేయటానికి పట్టించుకునే వారు కూడా లేరని ప్రభాతవార్తతో వాపోతున్నారు. ఏదో తూతూ మంత్రంగా నిర్మాణం పూర్తి చేసి నీటిని వదలడం ఎవరి కోసమో సంబంధిత కాంట్రాక్టర్, ఏఈ, డీఈలు, ప్రజాప్రతినిధులు చెప్పాలని రైతులు కోరుతున్నారు. ఇట్టి లింక్ కెనాల్ నిర్మాణ పనుల పర్యవేక్షణ చేసేవారు లేకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రైతులతో ఆటలు ఆడుతున్నారని అంటున్నారు. లింక్ కెనాల్ వచ్చిందన్న సంతోషం కన్నా బాధలే ఎక్కువగా ఉన్నాయని ముదిమాణిక్యం గ్రామ కొంత మంది రైతులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నష్టం జరిగిన ప్రదేశాన్ని సందర్శించాలని రైతులు కోరుతున్నారు.

## వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించిన పడాల శ్రీనివాస్

ఆత్మకూరు (ఎం), ప్రభాతవార్త :



ఆత్మకూరు (ఎం) మండలంలోని మోదుగుభావిగూడెంలో వాటర్‌ప్లాంట్‌ను ఆలేరుమాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ ఆదివారం బహూకరించి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాటాల్డఉతూ .. అధికార పార్టీ ఎమ్మెల్యే ఈ మండలానికి చేసింది ఏమీ లేదని, మోదుగుభావిగూడెంకు ఇంతవరకు బీటీ రోడ్డు లేకపోవడమే బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి ఎంటో తెలుస్తుందని అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తడిసిన మల్లారెడ్డి, కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు బొట్టు అబ్బయ్య, గ్రామశాఖ బూత్ అధ్యక్షులు వీరాస్వామిగౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు కళ్యాణ్ రవీందర్, నాతి భిక్షపతి, మండల ఉపాధ్యక్షుడు పిక్క పరుశురాం,మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు బండి ఉప్పలయ్యగౌడ్, యువ మోర్చా మండల అధ్యక్షుడు పొనగాని రవీందర్, గ్రామస్తులు, యువకులు, వివిధ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :



జీపీ కార్మికుల సమలస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి సిఐటియూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీపీ కార్మికుల హక్కుల సాధనకోసం చేపట్టనున్న పాదయాత్ర పోస్టర్‌ను ఆదివారం ఎలిగేడు మండల కేంద్రంలోని భవాని రామలింగేశ్వరాలయంలో జీపీ ఉద్యోగ కార్మికులు ఆవిష్కరించి,సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యం రావు మాట్లాడుతూ మల్టీపర్సస్ వర్కర్ విధానాన్ని రద్దుచేయాలని, జీపీ కార్మికులు రూ. 26వేల వేతనాన్ని చెల్లించాలని,పీఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని,జీవో నంబర్ 51ను సవరించి ఉద్యోగ భద్రత కల్పించి,మున్సిపాల్టీల్లో పనిచేస్తున్న కార్మికుల వలె ప్రతి ఆదివారం సెలవుతో పాటు,పండుగ సెలవులు ఏడాదికి 15 సెలవులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. దళిత బంధు,మూడెకరాల భూమి వంటి జీపీ కార్మికులకు వర్తింప చేయలనీ ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జీపీ కార్మికుల మండల అధ్యక్షుడు తీట్ల శ్రీనివాస్,జిల్లా నాయకులు ఇరుగురాల లచ్చయ్య,కవ్వంపల్లి దేవయ్య,జీపీ కార్మికుల ఓదెలు,కొండయ్యలతో పాటు 35 మంది జీపీ కార్మికులు పాల్గొన్నారు.

## పాత్రికేయుల సేవలు వెలకట్టలేనిది

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



పాత్రికేయుల సేవలు వెలకట్టలేని జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గొడుగు రాజ కొమురయ్యలు అన్నారు. కాల్వశ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ కార్యవర్గం ఇటీవల నూతనంగా ఏర్పడగా జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి,ప్రజలకు,అధికారులకు వరిదిగా ఉంటూ వార్తలను వెలికితీస్తూ నిజాలు నిర్భయంగా రాస్తున్నారు.జర్నలిస్టు సమస్యలను పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గొడుగు రాజకొమురయ్య,ఉపసర్పంచ్ కరుణాకర్‌రావు, తూండ్ల రాజయ్య,చంద్రశేఖర్‌రెడ్డి,వేణు తదితరులు ఉన్నారు.

## నూకపల్లిలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం నూకపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2004 - 2005 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి పాఠశాల ఉపాధ్యాయులను కార్యక్రమానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాఘవ రెడ్డి, భాస్కర్‌రావు, శ్యాంసుందర్, వేణుమాధవ్, ప్రవీణ్‌తో పాటు పూర్వ విద్యార్థులు, పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బోయినిపల్లి పరామర్శ

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

ఇటీవల నుస్తులాపూర్ గ్రామానికి చెందిన తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు



చిన్నన్న తుమ్మనపల్లి రామారావు కరెంట్ షాక్‌తో మరణించారు. ఆదివారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ వారి నివాసానికి విచ్చేసి సంతాపం తెలిపి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నుస్తులాపూర్ గ్రామ సర్పంచ్ రావుల రమేష్, నల్లగొండ గ్రామ సర్పంచ్ ధనమునేని నరసింగ రావు, నుస్తులాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ దొంత వెంకటస్వామి, గ్రామ వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, శీనన్న యువసేన పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు

**-హత్యయత్నం కేసులో ఇద్దరి అరెస్ట్**

**-చందుర్తి సీఐ కిరణ్‌కుమార్**

కోనరావుపేట,ప్రభాతవార్త

శాంతి భద్రతల విషయంతో ఎవరైనా విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు తప్పవని చందుర్తి సీఐ కిరణ్‌కుమార్ అన్నారు.ఆదివారం కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హత్యయత్నం కేసులో ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. మరిమడ్ల గ్రామానికి చెందిన గంట పర్శరాములు తన బంధువులతో కోనరావుపేట వైన్స్ పర్మిట్ రూంలో మద్యం సేవిస్తున్నారు. అప్పటికే అదే రూంలో మెర్గు లక్ష్మన్,ముదాం ప్రసాద్‌తో పాటు మరో ఇద్దరు మద్యం సేవిస్తూ, ఇక్కడి ఎందుకు మందు తాగుతున్నారని పర్శరాములును అడిగారు. పర్మిట్ రూం కాబట్టి అందరిలాగే తాగుతున్నామని పర్శరాములు సమాదనం ఇవ్వడంతో కోపోద్రుకులైనా లక్ష్మన్,ప్రసాద్‌తో పాటు మరో ఇద్దరు కలిసి బీరు సీసా, తాళంతో పర్శరాములు దాడికి పాల్పడ్డారు. దీంతో పర్శరాములు అతని బంధువులు అక్కడి నుంచి వెళ్లిపోయి, తమకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఆదివారం నిజామాబాద్ కమాన్ వద్ద మెర్గు లక్ష్మన్,ముదాం ప్రసాద్‌లను పట్టుకోగా, మరో ఇద్దరు పరారీలో ఉన్నారని పేర్కొన్నారు. ఆ ఇద్దరి హత్యయత్నం కేసు నమోదు చేసి, రిమాండ్ తరలించామని, మిగితా ఇద్దరిని త్వరలోనే పట్టుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ రమాకాంత్,ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## ఎలక్ట్రానిక్ మీడియా హుజురాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా మ్యాకల గణేష్

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

టియుడబ్ల్యూజె (ఐజెయు) కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా శాఖ ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శిగా మ్యాకల గణేష్ ( జమ్మికుంట టీవి 9 రిపోర్టర్) ను శనివారం ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన మ్యాకల గణేష్ మాట్లాడుతూ... నాపై నమ్మకంతో నా ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు కొయ్యడ చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఊరెడి రవీందర్, జమ్మికుంట ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నర్సిని శ్రీనివాస్, హుజురాబాద్ డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు సయ్యద్ మక్సుద్‌తో పాటు తోటి ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ మిత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలపారు.

## వైభవంగా పోచమ్మ బోనాలు

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలంలోని ధూళికట్టలో గౌడకులస్థుల ఆరాధ్యదైవమైన శ్రీరేణుక-ఎల్లమ్మ పట్నాల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పోచమ్మతల్లి బోనాలను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దాదాపు 130 గౌడ కుటుంబాల నుండి ఇంటికో బోనం చొప్పున మహిళలు బోనాలను తలపై ఎత్తుకుని బైండ్ల పూజారులు డప్పు,చప్పుళ్లతో,దేవుళ్లు వచ్చిన మహిళల పూనకాలతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీగా గ్రామం వెలుపల ఉన్న పోచమ్మ ఆలయానికి తరలివెళ్లి ఆలయం చుట్టూ బోనాలతో ప్రదక్షిణలు చేసి,బోనాలను ఆలయం ఆవరణలో ఉంచి,పోచమ్మ తల్లికి పసుపు,కుంకుమలను సమర్పించి,టెంకాయలను కొట్టి బోనాలను చెల్లించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ నెల 14న ఎల్లమ్మ బోనాలు 15న ఎల్లమ్మ లగ్నపట్నం,16న నాగవెల్లి పట్నం వంటి కార్యక్రమాలు జరుగుతాయని ఆ సంఘం అధ్యక్షుడు భూసారపు నర్సయ్యగౌడ్ తెలిపారు.

## మండలి వైస్ చైర్మన్‌ను కలిసిన వైస్ ఎంపిపి

వీణవంక, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర సిఎం కేసీఆర్ ఎమ్మెల్సీ బండ ప్రకాష్‌ను శనివారం మండలి వైస్ చైర్మన్‌ను నియమించడంతో ఆదివారం కేడిసిసిబి జిల్లా ఉపాధ్యక్షులు పింగిళి రమేష్, వీణవంక వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్‌లు శాసన మండలి సమావేశం వద్ద కలిసి ఆయనను శాలువాతో



సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆ ముగ్గురితో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ, ఐఎఫ్‌టియుకి ఎలాంటి సంబంధం లేదు



గోదావరిఖని, ప్రభాతవార్త.

తోకల రమేష్, జూపాక శ్రీనివాస్, గుమ్మడి వెంకన్నలకు సిపిఐఎంఎల్ న్యూడెమో క్రసీ పార్టీకి, ఐఎఫ్‌టియుకి ఎలాంటి సంబంధం లేదని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జెవి చలపతి రావు అన్నారు. గోదావరిఖనిలోని ఐఎఫ్‌టియు కార్యాయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ముగ్గురు తమ పార్టీ నుంచి ఒక సంవత్సరం క్రితం ఏర్పడిన ప్రజా పంథా అనే సంస్థలో చేరారని, ఆ ప్రజా పంథా కూడా ఒక సంవత్సరం క్రితం తమ నుంచి విడిపోయినటువంటి ఒక విభాగం అని, ఆ ముగ్గురు ఆ సమయంలో అందులో చేరారని స్టేట్‌మెంట్ విడుదల చేశారని తెలిపారు. ఆ స్టేట్‌మెంట్‌లో ఒక సంవత్సరం క్రితం విడిపోయిన ప్రజా పంథా పార్టీని, దానికి సంబంధించిన డాక్యుమెంట్లను వాళ్ళ కొత్తగా రూపొందించిన డాక్యుమెంట్లను విలీనం తర్వాత రూపొందించిన డాక్యుమెంట్లను తాము అధ్యయనం చేసి ప్రజా పంథా పార్టీలోకి వెళ్లామని వారు ప్రకటించారని తెలిపారు. రాజకీయ అంశాలు నచ్చి బయటకు వెళ్లడం వాళ్ల హక్కని, అయితే రాజకీయ అంశాలను, సిద్ధాంతాంశాలను వారు అధ్యయనం చేశారా... చేసి పోయారా... చెయ్యక పోయారా ఇతర కారణాలు ఏమైనా ఉంటే బయట ప్రపంచానికి అందులో వచ్చిన స్టేట్‌మెంట్ మీదనే ఆధారపడుతుందని తెలిపారు. మేము వాళ్ల మాట్లాడారు కాబట్టే రాజకీయాల వరే పరిమితమై మాట్లాడతూ ఒక సంవత్సరం క్రితం డివికె, పోటు రంగా రావు నాయకత్వంలో సంవత్సరం కింద పోయిన వారు వాళ్ల ఎందుకు పోయారు అనేటువంటి విషయం కేంద్ర కమిటీ అప్పుడే ప్రకటించిందని, రాజకీయ అభిప్రాయాలు ఉన్నంత మాత్రాన చీలిక వాదం అనేటువంటిది కరెట్ కాదని అభిప్రాయాలు, భిన్నాభిప్రాయాలు ఎప్పుడు ఉంటాయని తెలిపారు. అందు కోసం వెళ్లాల్సిన అవసరం లేదని, పార్టీలో అంతర్గత పోరాటం అనేది కమ్యూనిస్ట్‌లో పార్టీలో ఉంటుందని స్పష్టం చేశారు.

## ప్రశాంతంగా టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్ష

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

పట్టణంలో ఆదివారం నిర్వహించిన టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఏడు పరీక్షా కేంద్రాల్లో రెండు విడతల్లో నిర్వహించగా జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి డైట్ కళాశాల, బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఉదయం విడత పరీక్షకు 680 విద్యార్థులకు గాను 268 మంది విద్యార్థులు హాజరు కాగా 412 మంది గైర్హాజరయ్యారు. మద్యాహ్నం పరీక్షకు 269 మంది విద్యార్థులు హాజరు కాగా 411 మంది గైర్హాజరైనట్లు డీఈవో తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన టిఆర్ఎస్ నాయకునికి పరామర్శ



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం సీతంపేట గ్రామానికి చెందిన లింగం చిన్నమల్లయ్య గత నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మల్లయ్యను ముత్తారం మండల బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. పరామర్శించిన వారిలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కన్నూరి ఓదెలు, ఉప్పు శ్రీనివాస్, కూరాకుల ఓదెలు, రావుల కుమార్, బండి శంకర్, మామిడి సంపత్ తదితరులున్నారు.

## మూగ, వినికిడి లోపంతో బాధ పడుతున్న చిన్నారికి అండగా నిలిచిన జడ్పి చైర్మన్

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం మైదబండకు చెందిన మంథని శ్రీనివాస్ కూతురు హృతిక మూగ, వినికిడి లోపంతో బాధ పడుతుంది. ఈ మేరకు వైద్యం చేయించే ఆర్థిక పరిస్థితి లేని శ్రీనివాస్ పిఎసిఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డికి సమస్యను వివరించగా, ఆ విషయాన్ని రాజిరెడ్డి పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌కు వివరించారు. దీంతో స్పందించిన జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ హైదరాబాద్‌లోని తన నివాసంలో వసతి కల్పించి ప్రముఖ ఈఎన్‌టి ఆసుపత్రికి స్వయంగా తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయించారు. పరీక్షలు చేసిన వైద్యులు చెవిలో మిషన్ ఏర్పాటు చేయాలని, ఆ తరువాత మూడు మాసాల పాటు స్పీచ్ థెరపీ చేయించాలని, అలా చేయడం ద్వారా చిన్నారికి మాటలు వచ్చే అవకాశం ఉంటుందని తెలుపుగా మూడు మాసాల పాటు హైదరాబాద్‌లో శ్రీనివాస్ కుటుంబానికి జడ్పి చైర్మన్ వసతి కల్పించడంతోపాటు ఆసుపత్రిలో చికిత్సకు సంబంధించిన ఖర్చు తానే భర్తిస్తానని హామీ ఇచ్చారు. జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ఇచ్చిన హామీతో శ్రీనివాస్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంట్రాక్టు కార్మికులకు అన్యాయం చేస్తున్న వేజ్‌బోర్డు సంఘాలు

### - తెలంగాణ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులుగా పని చేస్తున్న వేలాది మంది కార్మికులకు వేజ్‌బోర్డు సంఘాలు అన్యాయం చేస్తున్నాయని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ ఆరోపించారు. ఐదు సంవత్సరాల ఒక సారి కోల్ ఇండియా స్థాయిలో జరిగే కార్మికుల వేజ్‌బోర్డులో పర్మినెంట్ కార్మికులతో సమానంగా పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు ఒప్పందం చేయించడంలో గానీ, అమలు చేయించడంలో గానీ కార్మిక సంఘాలు కార్మికులపై నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆయన అన్నారు. వేలాది మంది కార్మికులకు న్యాయంగా రావాల్సిన వేతన ఒప్పందాలు చేయించేందుకు జాతీయ సంఘాలు ఇప్పటికైనా పట్టించుకోవాలని ఆయన కోరారు. సింగరేణి సంస్థలో ఇప్పటి వరకు ఉద్యోగులుగా చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఎలాంటి గుర్తింపు లేదని, కోల్ ఇండియా అగ్రిమెంట్ ప్రకారం వేతనాలు కూడా చెల్లించడం లేదని, వీటన్నింటిపై వేజ్‌బోర్డు సంఘాలు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## హరిపురం కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

ముత్తారం, ప్రభాతవార్త.



మండలంలోని హరిపురం గ్రామ కాంగ్రెస్ కమిటీని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఆదివారం ఎన్నుకున్నారు. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, మండల యూత్ అధ్యక్షులు బియ్యాని శివ కుమార్, ఎన్ఎస్‌యుఐ నాయకులు చేనవేన సాయి కుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎడవేన సంపత్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షులుగా చేనవే శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా అనుముల రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా కూస సంపత్, యూత్ కమిటీ అధ్యక్షులుగా అనుముల సంపత్, ఉపాధ్యక్షులుగా శెట్టి అనిల్ కుమార్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గాదం శ్రీనివాస్, యువ నాయకులు బక్కతట్ల వినత్, సీనియర్ నాయకులు చేనవేన రవీందర్, బోడ రవి, తాడూరి సాంబయ్య, చేనవేన కొమురయ్య, అనుముల సాయి రెడ్డి, ఏగుర్ల కుమార్, పిల్లి కార్తీక్, ఎండి.మొహమ్మద్ ఈజాజ్, మునిగంటి శ్రీకాంత్ తదితరులున్నారు.

## క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయి

### -- బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్

ఓదెల, ప్రభాత వార్త:



క్రీడాకారులకు క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ఆదివారం ఓదెల మండలంలో కేసీఆర్ కప్ లీగ్ - 2 గుంపుల వర్సెస్ శానగొండ మ్యాచ్‌ను యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత గౌడ్, బిఆర్ఎస్ నాయకులు, యువ నాయకులు జోంగిని వెంకటేష్ గౌడ్ టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ... ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కేసీఆర్ కప్ పెట్టడం అభినందనీయం అన్నారు. నియోజకవర్గంలో ఉన్న క్రీడాకారులను వెలికితీసేందుకు ఈ టోర్నమెంట్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. సిఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా గత కొన్ని సంవత్సరాలుగా ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంతోష్, సంపత్ రెడ్డి, క్రీడాకారులు ప్రవీణ్, ప్రమోద్, రాజేష్, సంతోష్, అనిల్, రాకేష్, పవన్, నరేష్, దిలీప్, అఖిల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జడ్పి చైర్మన్



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి దంపతుల కుమార్తె అలేఖ్య హేమంత్ రెడ్డి వివాహం కరీంనగర్ పట్టణంలోని దాసరి విజయ గార్డెన్స్‌లో ఆదివారం జరిగింది. ఈ మేరకు పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎక్కేటి అనంత రెడ్డి, పూదరి సత్యనారాయణ గౌడ్, లక్ష్మిరాజ్యంతోపాటు పలువురు పాల్గొన్నారు.

## 'ప్రభుత్వ విప్' కి శుభాకాంక్షలు తెలిపిన వెంకటేష్



ప్రభాతవార్త, ఇల్లందకుంట:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్‌గా ఎమ్మెల్సి పాడి కౌశిక్ రెడ్డిని నియమిస్తూ సీఎం కేసిఆర్ శనివారం ఉత్తర్వులను అందజేసిన నేపథ్యంలో ఇల్లందకుంట మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సరిగొమ్ముల వెంకటేష్ ఆదివారం శాసన సభలో పాడి కౌశిక్ రెడ్డిని కలసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న హుజురాబాద్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కౌశిక్ రెడ్డిని గెలిపించుకొని గులాబీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసమే ఉద్దీపన లక్ష్యం

## ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో గౌరవ నకిరేకల్ మాజి ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం





*నికిరేకల్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:*

నికిరేకల్ మాజి ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారి సహకారంతో ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ఆదివారం రోజున నకిరేకల్ పట్టణంలోని కనదుర్గమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శాసన మండలి డిప్యూటి చైర్మన్ నేతి విద్యాసాగర్ గారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌరవ మాజి ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు మాట్లాడుతూ..నియోజకవర్గ పరిధిలోని ప్రతి పేద విద్యార్థికి అండగా ఉండటమే ఉద్దపన లక్ష్యమని అ న్నారు. ఈ మెగా బాజ్ మేళా ద్వారా విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఆసరాగా నిలుస్తుంది. ప్రతీ పేద విద్యార్థుల యొక్క కలలను నెరవేర్చటంలో ఉద్దీపన ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు....గత వారం రోజుల నుండి సుమారుగా 6 వేల పైచిలుకు అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోగా..నేడు నిర్వహించిన బాజ్ మేళాలో 1024 మంది ఎంపిక కాబడి నియామక పత్రాలను గౌరవ మాజి ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారితో పాటు కంపెనీల ప్రతినిధుల ద్వారా వెంటనే నియామక పత్రాలు



అందజేయడం జరిగింది. అంతేకాకుండా 1156 మందిని ఎంపిక చేయుటకు సిద్ధంగా ఉన్నారు అని తెలిపారు. యువతీ యువకులకు బాజ్ మేళాకు విచ్చేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఫౌండేషన్ ద్వారా మరిన్ని అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ మాట్లాడుతూ వీరేశం గారు ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా గొప్ప విషయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కంచర్ల కష్ణారెడ్డి, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజి చైర్మన్ పూజర్ల శంభయ్య, వి3 ఛానెల్ చైర్మన్ కాచం సత్యనారాయణ, కంపెనీల ప్రతినిధులు ధృవ్, కన్సెల్టెన్సీ మన్మోహన్, సత్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై బిజెపి చేస్తుంది నమ్మకద్రోహమే

## మందకృష్ణ మాదిగ

*చౌటుప్పల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*

గడిచిన 28 ఏళ్లగా ఎమ్మార్పీఎస్ చేస్తున్న ఉద్యమాలకు మద్దతు తెలిపి అధికారంలోకి వచ్చిన 8 ఏళ్ల కలాంలో ఎస్సీ వర్గీకరణకు బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం మోసపూరితంగా ఉందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆరోపించారు. ఆదివారం ఆయన స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో విలేకర్లతో మాట్లాడుతూ బిజెపి బరోసా యాత్ర పేరుతో కాకుండా నమ్మకద్రోహ యాత్ర పేరుతో యాత్రలు చేపడితే బాగుంటుందని ఆయన అన్నారు. పార్లమెంట్‌లో సంపూర్ణ సమద్దతు కలిగియున్న బిజెపి ఎస్సీ వర్గీకరణ ఆమోదం తెలుపకుండా మోసపూరితంగా వ్యవహారించడం సరికాదన్నారు. తెలంగాణలో బిసి సామాజిక వర్గాంకు చెందిన బిజెపి అధ్యక్షునిగా బండి సంజ య్, ఓసి వర్గానికి చెందిన కిషన్‌రెడ్డి కేంద్ర మంత్రిగా ఉన్నారు. వీరు అగ్రకులాలకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించే విధంగా కేంద్రం చట్టం చేస్తే ఎస్సీ వర్గీకరణకు ఎందుకు చేస్తలేరో తెలపాలన్నారు. అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు కల్పించారే తప్పా వెనుకబడిన ఎస్సీ వర్గానికి చట్టబద్దత కల్పించడం లేదన్నారు. ఈ నెల 13న నిర్వహించతలపెట్టిన జాతీయ రహదారి దిగ్బందన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా కో-ఆర్డినేటర్ నల్ల చంద్రస్వామి, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బోయ లింగస్వామి, ఎంజెఎఫ్ రాష్ట్ర నాయకులు ఊదరి వెంకటేష్ మహాజన్, బోయ రాము, జీడిమెట్ల రవీందర్, ఊదరి శ్యామ్ సుందర్, ఆరుట్ల లింగస్వామి, పస్తం గంగారాములు, అల్మాసిపేట కృష్ణయ్య, బండమీది మల్లేశం, కొరగోని లింగస్వామి, బోయ అఖిల్, శ్రావణ్‌కుమార్ తదితరులున్నారు.



# ఈ సర్వీస్ రోడ్డుకు మోక్షమెప్పుడు?

## ఈ సర్వీస్ రోడ్డుకు మోక్షమెప్పుడు?

## ఎదురుగా వచ్చే వాహనాలకే ఎదరులేదు

*మునగాల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని రోడ్డుకు మోక్షమెప్పుడోనని, ఎదురుగా వచ్చే వాహనాలకు ఎదురు లేకపోవడంతో పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ప్రజలు వాపోతున్నారు. మండల కేంద్రంలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై సుమారు 200 మీటర్ల మేర సర్వీస్ రోడ్డు అసంపూర్తిగా ఉండడంతో నిత్యం పలు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. స్థానికంగా మసీదు ఉండడంతో రోడ్డు నిర్మాణానికి వక్ఫ్‌బోర్డు, మసీదు నిర్వాహకులు సర్వీస్ రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రమాదాలు జరుగుతున్న తీరుపై పలువురు రహదారిపై ధర్నాలు, అధికారులకు వినతిపత్రాలు, ప్రజాప్రతినిధుల దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో కొంత మేరకు ముందుకు సాగింది. దీంతో వక్ఫ్‌బోర్డు అధికారులు, స్థానిక ముస్లిం మత పెద్దలు, మసీద్ కమిటీ సభ్యులు స్పందిస్తూ సర్వీస్ రోడ్డు నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. అయినప్పటికీ గత్తేదారు సంస్థ జిఎంఆర్ అధికారులు 200 మీటర్ల దూరం తమకు ఖర్చు అధికంగా వస్తుందనే కారణంగా రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో ప్రజలు, పలువురు వాహనదారులు 200 మీటర్ల దూరం మేరకు ఎదురుగా వెల్లడం వెళ్లడంతో హైద్రాబాద్ నుండి విజయవాడ వెళ్లే వాహనదారులకు అడ్డంకిగా మారడం, జాతీయ రహదారిపై ఎదురు రావడంతో ఒక్కసారిగా తికమకపడి ప్రమాదాలకు కారణమవుతున్నాయి. అయినప్పటికీ ప్రజాప్రతినిధులు, అధికారులు చోద్యం చూస్తుండడంతో సమస్య పరిష్కారానికి నోచుకోకపోవడంతో అమాయక ప్రజలు ప్రమాదాలకు గురయ్యారు. క్షతగాత్రులు, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఏది ఏమైనప్పటికీ జిఎంఆర్ అధికారులు సత్వరమే సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి ప్రజలు, వాహనదారుల ఇబ్బందులను తొలగించాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైనా మండల అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులకు చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు.

# గ్రంథాలయాలు విజాన బండాగారాలు

*వేములపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:*



గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలు అని తాళ్ల లింగయ్య సుగుణమ్మ స్మారక గ్రంథాలయ నిర్మాణ దాతలు తాళ్ల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో తాళ్ల లింగయ్యసుగుణమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు తాళ్ల వెంకటేశ్వర్లు, తాళ్ల సురేష్‌లు రూ.25లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ వల్లంపట్ల ఝాన్సీప్రవీణ్, ఎంపిటిసి మేక లలితరవి, ఉపసర్పంచ్ కోలా సైదులుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము పుట్టి పెరిగిన గ్రామంలో అందరికి విజ్ఞానాన్ని అందించాలనే సంకల్పంతో రూ.25లక్షలతో అత్యాధునిక హంగులతో మా తల్లిదండ్రులు తాళ్ల లింగయ్యసుగుణమ్మ జ్ఞాపకార్థం గ్రామంలో గ్రంథాలయాన్ని నిర్మించడం జరిగిందన్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు రైతుల బంగారు భవిష్యత్తు కోసం గ్రంథాలయం ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలే కాకుండా, ఆధునిక దేవాలయాలని ఇలాంటి గ్రంథాలయాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకుని విజ్ఞానం సంపాదించాలని కోరారు. మాజీ ఎంపిటిసి కళాకారుడు, బాలసుబ్రమణ్యాం అవార్డు గ్రహీత, వల్లంపట్ల అబ్రహాం మాట్లాడుతూ తాము పుట్టి పెరిగిన గ్రామానికి ఏదో చేయాలనే ఆశయంతో గ్రామానికి చెందిన కీర్తిశేషులు తాళ్ల లింగయ్యసుగుణమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు తాళ్ల వెంకటేశ్వర్లుఅశోకకుమారి, తాళ్ల సురేష్ఇందిరా, కుటుంబ సభ్యులు తాము కష్టపడి సంపాదించిన డబ్బులు రూ.25లక్షలు వెచ్చించి గ్రామంలో పదికాలాలు ప్రజల హృదయాల్లో నిలిచిపోయే విధంగా భవిష్యత్తు తరాలు బంగారు బాటలు వేసుకోవడానికి అవసరమైన ఆధునిక దేవాలయం గ్రంథాలయం నిర్మించడం అభినందనీయమన్నారు. తాను పుట్టిన ఊరికి నిస్వార్థంతో ఇలాంటి సేవలు అందిస్తున్న తాళ్ల వెంకటేశ్వర్లు, సురేష్‌లు అందరికి ఆదర్శనీయమన్నారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పోస్టాఫీస్, గ్రంథాలయ భవన నిర్మాణ దాతలకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం దాతల సహకారంతో గ్రామస్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాళ్ల లింగయ్య కుటుంబ సభ్యులు, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కోలా పాపయ్య, ఐఎన్టియుసి రాష్ట్ర బంటు చుక్కయ్యగౌడ్, ఆంజనేయులు, సందీప్, వీరేందర్, నగేష్, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు ముండ్ల కళ్యాణ్‌యాదవ్, రవియాదవ్, లింగరాజుయాదవ్, రామకృష్ణ, కొండ సాయి, రవికుమార్, శివ, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి పునఃప్రతిష్టాపనకు రూ.2,16,000ల విరాళం



*ఆత్మకూరు (ఎం), ప్రభాతవార్త :*

ఆత్మకూరు పట్టణంలోని త్వరలో పునఃప్రతిష్టాపన చేయనున్న బొడ్రాయి ఉత్సవాలకు ఆత్మకూరు గౌడ సంఘం తరుపున సంఘం అధ్యక్షులు పంజాల నరసయ్యగౌడ్, పెద్దగౌడులు, డైరెక్టర్‌లు, 5 గుంట్ల నాయకుల చేతుమీదుగా రూ.2,16,000ల విరాళాన్ని జర్పంచ్ జన్నాయికోడె నగేష్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నగేష్ మాట్లాడుతూ .. ఈ కార్యక్రమానికి సహకరించిన గౌడ సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీసు చందర్‌గౌడ్, పెద్ద గౌడ్లు మల్లం లింగయ్య, మల్లం సత్యనారాయణ, దంతూరి వెంకన్న, పరకాల వెంకన్న, లోడి శంకర్, మాజీ అధ్యక్షులు లోడి రాములు, పంజాల ఐలయ్య, రంగ సత్యనారాయణ, పొనగాని జహంగీర్, డైరెక్టర్‌లు నాతి రాజు, పంజాల కృష్ణామూర్తి, బొడిగే వెంకన్న, బూడిద రాజు, నాతిబాల్‌రాజ్, రంగ స్వామి, బత్తిని నరసయ్య, లోడి శ్రీనివాస్, నాయకులు, యువకులు పాల్గొన్నారు.